



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

సోమవారం | 9 ఫిబ్రవరి 2026

పేజీలు 8


ఇండియాలో పుట్టి యుఎస్‌లో పెరిగిన న్యాయవాది మిత్ర రెడ్డి

## భారతీయులకు చట్టపరమైన సహాయం అందించడమే లక్ష్యం



**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట మండలం పెద్దకారంపల్లి పంచాయతీకి చెందిన మిత్రరెడ్డి, యునైటెడ్ స్టేట్స్‌లో న్యాయవాదిగా పనిచేస్తూ భారతీయులకు చట్టపరమైన సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. తాను భారతదేశంలో పుట్టినా, ఎల్కేజీ నుంచి మొత్తం విద్యాభ్యాసం యూఎస్‌లోనే పూర్తి చేసుకున్నానని చెప్పారు. ప్రస్తుతం మిత్ర ఫౌండేషన్, మిత్ర లాఫర్మ్ ద్వారా విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారతీయులకు న్యాయం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. యూఎస్‌లో ఉన్న భారతీయులు, అలాగే ఇతర దేశాల ప్రజలు కూడా ఇమిగ్రేషన్ లేదా చట్టపరమైన సమస్యలు ఎదుర్కొంటే తమ ఫౌండేషన్ ద్వారా సహాయం అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఇమిగ్రేషన్ కేసులు, ఉద్యోగాలకు సంబంధించిన వివాదాలు వంటి అనేక కేసుల్లో వాదించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేసినట్లు చెప్పారు. ఇటీవల ట్రంప్ పరిపాలనలో ఇమిగ్రేషన్ నిబంధనలు కఠినతరమయ్యాయని, ముఖ్యంగా ఎఫ్-1 వీసాతో వెళ్లిన తెలుగు విద్యార్థులు, హెచ్-1బీ వీసాతో ఉద్యోగాల కోసం వెళ్లిన భారతీయులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాంటి వారు మిత్ర లాఫన్ ను సంప్రదిస్తే తగిన చట్టపరమైన మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు. టూర్ వీసాలతో యూఎస్‌కు

మిగతా 2లో



## స్టాప్‌బాల్ అభివృద్ధికి కృషి చేస్తాం

కష్టపడే క్రీడాకారులకుకే మా మద్దతు



-అట్టహాసంగా కడప జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఎన్నిక,,

-చైర్మన్‌గా సుధాకర్ యాదవ్, ప్రెసిడెంట్‌గా శ్రీకాంత్ రెడ్డి, సెక్రటరీగా రామ సుబ్బారెడ్డి

-అందరి మద్దతుతో కడప జిల్లా ప్రథమ స్థానంలో నిలుపుతాం

**రాజంపేట, మేజర్ న్యూస్:** అందరి మద్దతుతో సాఫ్ట్ బాల్ క్రీడలో రాష్ట్రంలోనే కడప జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలుపుతామని కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు లు తెలియజేశారు.

మిగతా 2లో



### సోమిరెడ్డిపల్లి పంచాయతీలో

# కోటిన్నర నిధులు గోల్మాల్!

- నగదు పుస్తకం మాయం
- అప్పటి ఎండిఓ కార్యదర్శి చేతివాటం

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీలో కోటిన్నర నిధులు దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తోంది. ఇందుకు అప్పటి ఎండిఓ పంచాయతీ కార్యదర్శి నిధుల గోల్మాల్‌లో కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత పంచాయతీ ఎన్నికల్లో సోమిరెడ్డి పల్లె రామయ్య సోమిరెడ్డి పల్లె పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికయ్యారు 2014లో అనారోగ్య కారణాలతో అతను మరణించాడు. అనంతరం ఉపసర్పంచి ఎత్తపు సుదర్శన్ రెడ్డి ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పంచాయతీకి నిధుల వరద పారింది కోట్లలో నిధులు వచ్చి చేరాయి 2004 ఐదు సంవత్సరంలో దాదాపు కోటిన్నర నిధులను కొందరు వ్యక్తుల పేర్లతో పేర్లతో డ్రా చేసినట్లు తెలిసింది. బ్రహ్మ సాగర్ నీటి పథకం ఊరురా తాగునీరు అందిస్తుండగా 53 మోటార్లు మరమ్మత్తుల పేరుతో పంచాయతీ నిధులను డ్రా చేశారు.. కొత్త మోటార్లు కొంటే బిల్లులు చూపించాల్సి ఉంటుంది అదే పాత మోటర్లు మరమ్మత్తుల పేరుతో అయితే ఎలాంటి బిల్లులు అవసరం లేదు ఈ అవకాశం వారికి కలిసి వచ్చింది కేవలం సున్నం చల్లడం లైట్లు మరమ్మతులకు విధులను ఉపయోగించారు ఒక్కసారి లైట్ కొంటే మూడేళ్ల గ్యారెంటీతో ఇస్తారు. పంచాయితీలో ఒక తట్ట మట్టి వేయకుండా మూట సిమెంట్ ఉపయోగించకుండానే కోట్లలో నిధులు వాడకంపై పంచాయతీ వాసులు విస్తూబోతున్నారు ఇందులో పలు రాజకీయ నాయకులు అధికారులను బెదిరించి తమ వాటాలు పంచుకున్నట్లు పంచాయతీ వాసుల బాహాటంగా చర్చించుకుంటున్నారు ఈ నిధుల గోల్మాలకు సంబంధించి నగదు పుస్తకమే మాయమైనట్లు తెలుస్తోంది వీటికి సంబంధించిన రికార్డులు లేవు. ఎలాగోలా రెండు మూడు నెలలు సర్దుకుపోతే తమ పదవి కాలం అయిపోతుందని అన్ని సర్దుకుంటాయని ఆలోచిస్తున్నారు. మూడు సచివాలయాలు 30 మందికి పైన ఉద్యోగులు మరో 10 మంది తాత్కాలిక ఉద్యోగులు ఈ పంచాయతీ పరిధిలో పనిచేస్తారు. ప్రజలతో మమేకమై వారి అవసరాలకు గుర్తించి అధికారులు అందరికీ దిశా నిర్దేశం చేయాల్సిన సర్పంచ్ ఎక్కువ కాలం కువైట్లో ఉండటంతో ఇక్కడ అధికారులకు ఆడింది ఆట పాడింది పాటగా తయారైంది. ప్రజా ప్రతినిధులు తమ పరిధి



మిగతా 2లో

## బాల్యంలోనే..... బానిస

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసలైన వారిలో 60 శాతం మంది స్నేహితుల బలవంతం కొద్ది మొదటిసారి రుచి చూస్తున్న వారే చెడు అలవాట్లకు దారితీస్తున్నారు. చాలా సందర్భాల్లో చిన్న చిన్న విషయాలే పెద్ద సమస్యలను సృష్టిస్తున్నాయి. మిత్రుల మాట కాదనలేక పార్టీలకు వెళ్ళటం, స్నేహం కోసం అప్పుచేసి మరి డబ్బులు ఇవ్వటం వంటివి ఎన్నో బాలలు యువతను

మిగతా 2లో





## ప్రత్యేక సంచిక పుస్తక ఆవిష్కరించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి

**కడప మేజర్ న్యూస్:** 2026వ సంవత్సరం ప్రత్యేక సంచిక పుస్తకాన్ని కడప నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ఆర్ ఎస్ యు ప్రత్యేక సంచిక ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ శాంతియుతంగా విద్యారంగా సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని. విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి ప్రజాప్రతిని దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జాతీయ అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ 2026వ సంవత్సరం సందర్భంగా రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సంచిక పుస్తకం రూపొందించడం జరిగిందని. ఈ పుస్తకంలో నేడు జరుగుతున్న విద్యా వ్యవస్థ పైన క్లుప్తంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం. విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలోనే ఈ ప్రత్యేక సంచిక పుస్తకం రూపొందించడం చేయడం జరిగిందని వారన్నారు, అంతేకాకుండా ఈ ప్రత్యేక సంక్షేకలో 2025 వ సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా చేసిన ఆందోళనలకు సంబంధించి దృశ్యాలు పొందుపరిచామని వారన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, మోడల్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివ శంకర్ రెడ్డి, బాలాజీ ఎంబీఏ కాలేజ్ కరస్పాండెంట్ నితీష్ కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య, కడప నగర అధ్యక్షుడు గురు మోహన్ యాదవ్, పులివెందుల నియోజకవర్గం అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి, నాయకులు రాఘవ, జస్వంత్, భాష తదితరులు పాల్గొన్నారు..

## అంబకపల్లిలో శ్రీఆవుల స్వామి ఆరాధన మహోత్సవం విజయవంతం



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండల పరిధిలోని అంబకవల్లి గ్రామంలో వెలసిన శ్రీ అవధూత ఆవుల స్వామి ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి లక్షలాది మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం శివరాత్రికి ముందు వచ్చే ఆదివారం అంబకపల్లి గ్రామంలో ఈ వేడుకలు పెద్ద పండగ వాతావరణంలో నిర్వహిస్తారు. ఉదయం నుండి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. రాత్రి 9 గంటలకు భక్తులను ఆకట్టుకునేలా నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ రాయబారం మరియు భక్త చింతామణి పూర్తి నాటకాలు ప్రదర్శించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. లింగాల ఎస్ఐ డి. జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా వాహన రాకపోకలను నియంత్రించామని తెలిపారు. ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సోమిరెడ్డిపల్లి పంచాయతీలో కోటిన్నర నిధులు గోల్మాల్ !

**(మొదటి పేజీ తరువాయి)**దాటి విదేశాలకు వెళ్లాలనుకుంటే ముందుగా ఆయా శాఖల అధికారులతో అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది సర్పంచ్ కువైట్ కి వెళ్లేందుకు లో పాయిగారిగా పర్మిషన్ ఇచ్చినందుకు ఆయన ముందుగానే చెక్కులపై సంతకం చేసి వెళ్తారు ఇలా నిధుల అవినీతికి అక్కడే తెరలేచింది.. పంచాయతీలో అభివృద్ధి కుంటుపడిన పందులు చనిపోయే దుర్వాసన వెధ జల్లుతున్న అడిగే వారు కరువయ్యారు. పంచాయతీలో ఇంత జరుగుతున్న అధికార పార్టీ నాయకులు గానీ పంచాయతీ పెద్దలు కానీ కిమ్మనకుండా అంతర్వేమిటో అర్థం కావడం లేదు. నేను కొత్తగా వచ్చాను నా దగ్గర ఏ సమాచారం లేదు. పంచాయతీ నిధుల విషయమై సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయగా తాను 9వ నెలలో బాధ్యతలు తీసుకున్నానని గతంలో పనిచేసిన అధికారులు ఎలాంటి రికార్డులు తమకు అప్పజెప్పలేదని పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి వెంకటసుబ్బయ్య తెలిపారు..

## భారతీయులకు చట్టపరమైన సహాయం అందించడమే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)** వెళ్లే వారికి కూడా ప్రస్తుతం కఠినమైన భద్రతా నిబంధనలు అమల్లో ఉన్నాయని, అవసరమైన పత్రాలు సమర్పించడం తప్పనిసరిగా మారిందని చెప్పారు. వీసా గడువు ముగిసిన తర్వాత అక్కడే ఉండడం (ఓవర్‌స్టే) చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. గత ఏడు సంవత్సరాలుగా న్యాయవాదిగా పనిచేస్తూ 100కి పైగా కేసులు వాదించిన అనుభవం తనకు ఉందని మిత్ర రెడ్డి తెలిపారు. ఇండియా, చైనా, ఆఫ్రికా సహా పలు దేశాలకు చెందినవారు తమ సేవలను వినియోగించుకుంటున్నారని చెప్పారు.

తాను కడప జిల్లాకు చెందిన వ్యక్తి కారణంతో, మన ప్రాంతానికి చెందినవారు విదేశాల్లో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ సేవలు అందిస్తున్నానని తెలిపారు. యూఎస్‌లో ఎలాంటి ఇమిగ్రేషన్ లేదా చట్టపరమైన సమస్యలు ఉన్నా భారతీయులు మిత్ర లాఫన్ ను సంప్రదించవచ్చని, అవసరమైతే నేరుగా 6692501366 నంబర్‌లో సంప్రదించవచ్చని మిత్ర రెడ్డి సూచించారు.

## సాఫ్ట్ బాల్ అభివృద్ధికి కృషి చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**ఆదివారం కడప జిల్లా రాజంపేట ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ నందు, వైయస్సార్ కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యవర్గం ఎన్నికలను రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ తరపున అబ్జర్వర్లుగా రామకృష్ణ (సత్యసాయి జిల్లా), విజయ్ (కర్నూల్), కామేశ్వరమ్మ (నెల్లూరు) వ్యవహరించారు. నూతన కార్యవర్గంలో వైయస్సార్ కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ గా డి. సుధాకర్ యాదవ్, ప్రెసిడెంట్ గా శ్రీకాంత్ రెడ్డి, సెక్రటరీగా రామ సుబ్బారెడ్డి, ట్రెజరర్ గా పి శివకుమార్ ఎన్నిక కావడం తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు అందరి ఆమోదంతో ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు కడప జిల్లా డిఎస్డివో పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. భారీగా తరలివచ్చిన సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

**క్రీడలకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది: సుధాకర్ యాదవ్**

క్రీడలకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని, ముఖ్యంగా సాఫ్ట్ బాల్ క్రీడ ఎంతో ఖర్చుతో కూడుకున్న ఆట అని, ఒక కిట్టు కొనాలంటేనే లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని, మరి అలాంటి క్రీడకు సంబంధించి ఎంతోమంది పేద క్రీడాకారులకు మంచి జరుగుతుందనే ఉద్దేశంతోనే తాను సాఫ్ట్ బాల్ క్రీడకు మద్దతుగా ఉండాలని నిర్ణయించుకన్నా మని ఆయన తెలియజేసారు. క్రీడాకారులకు మంచి భవిష్యత్తునిస్తూ అద్భుతమైన జట్టును తయారుచేసి కడప జిల్లా పేరు నిలబెట్టాలని, అందరి సహకారంతో ఎటువంటి స్వార్థం లేకుండా కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.





**ప్రతి క్రీడాకారుడికి న్యాయం చేసేలా వ్యవహరిస్తా: రామ సుబ్బారెడ్డి**



కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ తరపున సాఫ్ట్ బాల్ ఆడే ప్రతి క్రీడాకారుడికి తప్పక న్యాయం జరుగుతుందని, ప్రతిభ ఉన్న ప్రతి క్రీడాకారులకి తమ మద్దతు ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ కడప జిల్లా పేరు నిలబెట్టడంతోపాటు సాఫ్ట్ బాల్ క్రీడకు మంచి పేరు తెచ్చేలా, మంచి క్రీడాకారులను తయారు చేసి అటు జిల్లాకు ఇక రాష్ట్రానికి ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేసేందుకు కృషి చేస్తామని కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ బి. రామ సుబ్బారెడ్డి తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో తనకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ పెద్దలకు మంచి పేరు వచ్చేలా మంచి టీమ్ లను అందించి తనపై ఉచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన తెలియజేశారు.

**అందరి మద్దతుతో ముందుకు వెళ్తాం: శ్రీకాంత్ రెడ్డి**

అందరి మద్దతుతో కడప జిల్లాలో సాఫ్ట్ బాల్ క్రీడను అభివృద్ధి చేస్తామని, క్రీడాకారులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించి మంచి క్రీడాకారులను రాష్ట్రానికి అందించడంతోపాటు మరింత మందిని ఆకర్షించేలా వ్యవహరిస్తామని ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటి అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్, మాజీ వ్యాయామ ఉపాధ్యాయులు షామీర్ భాష, టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ తో పాటు వివిధ ప్రాంతాల క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కడప జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం**

డి సుధాకర్ యాదవ్ (చైర్మన్), శ్రీకాంత్ రెడ్డి (ప్రెసిడెంట్), రామసుబ్బారెడ్డి (సెక్రటరీ), పి శివకుమార్ (ట్రెజరర్), రామకృష్ణారెడ్డి (జాయింట్ సెక్రెటరీ), జగదీశ్వరయ్య (జాయింట్ సెక్రెటరీ), శివ శంకర్ రెడ్డి (వైస్ ప్రెసిడెంట్),జేసునాథ్ రెడ్డి(ఈసీ మెంబర్), పి కళ్యాణ్ (ఈసీ మెంబర్), బి. పద్మావతి (ఈసీ మెంబర్), సివి రమణారెడ్డి (ఈసీ మెంబర్), అరుణ కుమారి (ఈసీ మెంబర్), శివాజీ నాయక్ (వర్కింగ్ ప్రెసిడెంట్), ఆర్గనైజింగ్ సెక్రటరీ (సుబ్రహ్మణ్యం) లు ఎంపికయ్యారు.

## బాల్యంలోనే..... బానిస

**(మొదటి పేజీ తరువాయి)** ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. స్నేహితులు బలవంత పెట్టడంతో వద్దంటూనే గంజాయి మత్తును రుచి చూసి చివరికి దానికి బానిస అవుతున్నారు. బలవంతం కొద్ది మొహమాటంతో మద్యం మత్తు రుచి చూస్తున్న యువత చివరకు దానికి బానిస అవుతున్నారు. పిల్లలు తప్పు దోవలో పయనిస్తుంటే దానికి తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. జిల్లాలో డ్రగ్స్ మద్యానికి బానిసై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మైనర్లు పట్టుబడితే వారి తల్లిదండ్రులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇస్తూ ఉన్నారు. మదకద్రవ్యాల వినియోగిస్తున్న వారిలో సుమారు 20 శాతం మైనట్లే ఉంటున్నారు. బాలలపై కేసుల నమోదైతే వారి భవిష్యత్తు అంధకారంలోకి జారుకుం టుందని ఉద్దేశంతో కౌన్సిలింగ్‌తో మార్పు తీసు కొచ్చేందుకు పోలీసులు ప్రాధాన్యమిస్తున్నారు. జిల్లాలో గంజాయి మత్తులో పట్టుబడిన యువత తల్లిదండ్రులకు కౌన్సిల్ నిర్వహించిన సంఘట నలు అనేకం ఉన్నాయని చెప్పవచ్చు. మద్యపానం ధూమపానం తదితర చెడు వ్యసనాలని తెలిసిన కొంతమంది వాటినే ఫ్యాషన్ గా భావిస్తూ ఇతరులకు అలవాటు చేస్తున్నారు. చిన్నతనం నుంచి పిల్లలు తమకు నచ్చని విషయాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. జిల్లాలో యువత గంజాయి, డ్రగ్స్, వంటి వాటికి బానిసవుతున్న తరుణంలో జిల్లా అధికారులు వాటిపై దృష్టి పెట్టి గంజాయి డ్రగ్సును పూర్తిగా నిర్మూలించాలని ప్రజల కోరుతున్నారు.

**CHANGE OF NAME**

I, MURAD SAB GARY KHADER BASHA(OLD NAME), P.P., NO. K3167910, R/O. D.NO. 3/143-A, TANGUTURU, NANDALUR (M), Y.S.R KADAPA (DT), A.P., HEREBY CHANGED MY NAME AS,PER SHAIK KHADER BASHA(NEW NAME), SPOUSE NAME SHAIK SHAJIDABEGUM.

**CHANGE OF NAME**

YELLATURU RAMESH, S/O. YELLATURU VENKATESU, residing at D. No. 9/112, Kummari Street, Nabikota, Kadapa, YSR Kadapa District and his name has been changed to YELLATURU RAMESH, S/O. YELLATURU VENKATESU, (New Name) previously called VIDANURU RAMESH, S/O. VIDANURU VENKATESH (Old Name).

# శ్రీనివాసులును పరామర్శించిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు



**కడప రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని అరుణాచల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ 38వ బూత్ ఇంచార్జ్ గడ్డం శ్రీనివాసులును ఆదివారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి పరామర్శించారు. ఇటీవల హార్ట్ స్ట్రోక్ రావడంతో శ్రీనివాసులు హాస్పిటల్‌లో చేరిన విషయం తెలుసుకున్న వారు, హాస్పిటల్ కి వెళ్ళి ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, శ్రీనివాసులు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# బద్వేల్ కోర్టు సెకండ్ క్లాస్ జడ్జిగా మల్లికార్జున



**కడప టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లాలోని బద్వేల్ కోర్టు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా కడప నగరానికి చెందిన దార్ల మల్లికార్జున నియమితులయ్యారు. దార్ల గంగయ్య, ఆది లక్ష్మమ్మ దంపతులకు మల్లికార్జున ఐదవ సంతానంగా 1966 వ సంవత్సరం మే 5న జన్మించారు. వీరి స్వగ్రామం రాజంపేట పట్టణంలోని ముకుందారి గడ్డ. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం దార్ల మల్లికార్జున ను బద్వేల్ కోర్టు జడ్జిగా నియమిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వీరు గతంలో సిద్ధవటం కోర్టు, బద్వేలు కోర్టులలో జడ్జిగా పనిచేశారు. మళ్లీ రాష్ట్రహైకోర్టు మల్లికార్జునను బద్వేల్ కోర్టు జడ్జిగా నియమించింది. న్యాయమూర్తిగా ముచ్చటగా మూడోసారి అవకాశం కల్పించిన రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానానికి న్యాయమూర్తి మల్లికార్జున ధన్యవాదాలు తెలిపారు. తాను న్యాయమూర్తి స్థాయికి ఎదిగానంటే తన తల్లిదండ్రుల కృషి ఫలితమేనన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిదని జడ్జి అన్నారు. కాగా జడ్జి కి పలువురు న్యాయవాదులు, ప్రముఖులు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు

# మఠం ప్రాంగణంలో ఆకస్మిక తనిఖీలు





బ్రహ్మంగారి మఠం మేజర్ న్యూస్. నూతన మఠాధిపతి వెంకటాద్రి స్వామి మఠం ప్రాంగణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు శనివారం. మేనేజర్ ఈశ్వరయ్య చారి తో కలిసి టీటీడీ గదులు సదనం నిర్మాణాలను పరిశీలించారు వసతి గదుల రసీదులను పరిశీలించి పారిశుద్ధ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అన్నదాన సత్రంలో అన్నప్రసాద నాణ్యత పెంచాలని సూచించారు. ఆయనతోపాటు పి పి ఎన్ ప్రసాద్ మఠం సిబ్బంది ఉన్నారు

# భక్తులతో కిటికీటలాడిన నల్ల గంగమ్మ ఆలయం



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలో కొలువై ఉన్న దేవర రాయి నల్ల గంగమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు అనంతరం భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు ఈవో కొండారెడ్డి తీర్థప్రసాదాలను అందజేశారు

# వివాహా వేడుకల్లో రాజకీయ ప్రముఖులు

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిసి మస్తాన్ కుమార్తె వివాహా వేడుకల్లో మండలానికి చెందిన వివిధ రాజకీయ ప్రముఖలతో పాటు పాత్రికేయులు పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మునీర్, సీనియర్ నేత రామచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మునీర్, ఎంపిటిసి పఠాన్ రహంతుల్లా, టిడిపి మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బిసి నాయకుడు దక్కారమేష్, సాదక్, మీడియా ప్రతినిధులు శివకేశవ రెడ్డి, గండికోట షేక్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.



# యురేకా సైన్స్ ఎక్స్ పో-2026ను విజయవంతం చేద్దాం

**-రాష్ట్ర స్థాయి సైన్సు ప్రయోగాల వినూత్న పోటీలు-2026**

**-జెవివి కడప జిల్లా కమిటీ**



**కడప సిటీ మేజర్ న్యూస్:** సైన్స్ మాసం ఫిబ్రవరి సందర్భంగా నాలుగు సంవత్సరాలుగా సైన్సు ప్రయోగాల వీడియో పోటీలు నిర్వహిస్తున్న జెవివి ఈ సంవత్సరం కూడా రాష్ట్ర వ్యాప్త వీడియో పోటీలు నిర్వహించబోతోందని జెవివి జిల్లా కమిటీ ఆదివారం జెవివి జిల్లా ఆఫీస్ నందు జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో తెలిపింది. జిల్లా అధ్యక్షులు షామీర్ బాషా మాట్లాడుతూ ఈ యురేకా సైన్స్ ఎక్స్ పో పోటీలు వల్ల విద్యార్థుల లో నైపుణ్యాభివృద్ధి, సైన్స్ సిద్ధాంతాలను మెరుగ్గా అర్థం చేసుకుంటారని, చదువులో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఇన్నోవేషన్-టెక్నాలజీ, పర్యావరణం-వ్యవసాయ రంగం, అపోహలు- శాస్త్రీయ వివరణ లాంటి అంశాలపై విద్యార్థులు వీడియోలు చేసి గూగుల్ ఫామ్ లింక్ ద్వారా మార్చి 8వ తేదీ లోపల పంపాలాన్నారు. అయితే ఈ పోటీలలో పాల్గొనే 8,9,10 విద్యార్థులందరూ యూ పి ఐ ఐడీ ద్వారా యాభై రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాలన్నారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ రామ్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలలకు ఈ పోటీలు వేరు వేరుగా ఉంటాయన్నారు. "లోకాస్ట్..నో కాస్ట్" లో చేసిన ప్రయోగాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఒక వీడియో లో గరిష్టంగా ముగ్గురు మాత్రమే పాల్గొన వచ్చున్నారు. ఒక విద్యార్థి 3 థీమ్ లలో పాల్గొన వచ్చని, అయితే ప్రతి థీమ్‌కి రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. వీడియో నిడివి గరిష్టంగా 5 నిముషాలు మించకూడదన్నారు. జెవివి జిల్లా కార్యదర్శి ఖాసీం వల్లి మాట్లాడుతూ యురేకా సైన్స్ ఎక్స్ పో -2016 సైన్స్ పోటీలలో ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యం లో చదువుకున్న 8,9,10 తరగతుల్లో చదివే ప్రతి విద్యార్థిని ఈ పోటీలలో పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు చూడాలన్నారు. ప్రతి జిల్లాలో ప్రతీ థిమ్ లో మొదటి, ద్వితీయ బహుమతులు ఉంటాయని, జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందిన వీడియో రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతుందని, రాష్ట్ర స్థాయిలో ప్రతీ థిమ్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుంటాయన్నారు. మార్చి 28వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఈ-సర్టిఫికెట్స్ అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జేవివి రాష్ట్ర మరియు జిల్లాస్థాయి నాయకులు రాజశేఖర్ రాహుల్, సరస్వతి, రామసుబ్బమ్మ,బాల బయన్న, వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, సుబ్బయ్య, గురవయ్య, డేవిడ్, రవిబాబు, కుమార స్వామి రెడ్డి, రమణ పాల్గొన్నారు.

# లడ్డూలపై ఆరోపణలకు ఆధారాలు చూపాలి

**-భక్తుల మనోభావాలతో రాజకీయాలు తగవు**

**-ప్రభుత్వ పెద్దల వ్యాఖ్యలు బాధాకరం**

**-హెరిటేజ్ పెరుగు నాణ్యతను కనుగొనలేని చంద్రబాబు**

**- లడ్డుపై విషం చిమ్మడం ఏంటి**

**-వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి..**




**కడప మేజర్ న్యూస్:** తిరుమల వెంకన్న, శ్రీశైలం మల్లన్న ఆలయాల లడ్డూలపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం అత్యంత బాధాకరమని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం, బద్వేలు నియోజకవర్గాల పరిశీలకుడు రెడ్డం వెంకటసుబ్బారెడ్డి అన్నారు, ఆదివారం కడప నగరంలోని వైయస్సార్ సిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సంస్థ హెరిటేజ్ పెరుగు నాణ్యతపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అధికారులు జరిమానా విధించే వరకు స్పందించలేకపోయారని విమర్శించారు, అలాంటి పరిస్థితుల్లో తిరుమల, శ్రీశైలం లడ్డూలపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు, తిరుమల శ్రీవారి లడ్డులో జంతువుల కొవ్వు లేదా చేప నూనె కలిసిందన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరిగిన సిట్ విచారణలో కల్తీ లేదని తేలిందని గుర్తు చేశారు, అయినప్పటికీ, ఆ అంశంపై మళ్లీ మళ్లీ అనుమానాలు వ్యక్తం చేయడం కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోందన్నారు, శ్రీశైలం మల్లన్న లడ్డుపై కూడా ఇప్పటివరకు ఎలాంటి అధికారిక విచారణ జరగలేదని, ల్యాబ్ పరీక్షల నివేదికలు కూడా లేవని తెలిపారు, అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ పెద్దలు వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమన్నారు, లడ్డూల తయారీలో హానికర రసాయనాలు వాడారన్న ఆరోపణలకు సంబంధించి స్పష్టమైన ఆధారాలు ఉంటే ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు, అలాంటి లడ్డూలను భక్తులు తిన్న తర్వాత ఎంతమంది అనారోగ్యం పాలయ్యారో, ఎంతమంది ప్రాణాలు కోల్పోయారో వివరాలు చెప్పాలని ప్రశ్నించారు, విచారణ లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడటం వల్ల రాష్ట్రంలో ఆలయాలపై భయాందోళనలు నెలకొంటున్నాయని తెలిపారు, రాజకీయ లబ్ధి కోసం దేవాలయాల ప్రతిష్ఠను దెబ్బతీయడం తగదని, భక్తుల విశ్వాసాలతో ఆడుకోవడం సమంజసం కాదన్నారు, ఈ తరహా వ్యాఖ్యలు రాష్ట్రానికి చెడ్డ పేరు తెస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, తిరుమల వెంకన్న, శ్రీశైలం మల్లన్నలతో రాజకీయాలు చేసినవారు చరిత్రలో ఎప్పుడూ మంచిగా నిలబడలేదని అన్నారు, ఈ సమావేశంలో వైయస్సార్ సిపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ షఫి, బీసీ జిల్లా విభాగం కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, పార్టీ నేత నల్లగొండు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజా ఆత్మీయ విందు కార్యక్రమంలో ప్రసాద్ బాబు



**సంబేపల్లె, మేజర్ న్యూస్:** గున్నికుంట్ల గ్రామంలో ఆదివారం రాజా ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు. స్థానిక టిడిపి నాయకులు రాజా ప్రత్యేక ఆహ్వానం మేరకు విందు కార్యక్రమంలో పాల్గొని వారిచ్చిన విందును ఆరగించారు. విందు కార్యక్రమానికి విచ్చేసిన ప్రసాద్ బాబుకు రాజా, టిడిపి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. విందు కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలు, అభిమానులు,టిడిపి నాయకులతో మాట్లాడి వారి యొక్క క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అంజుమన్ అహలే ఇస్లాం ఆధ్వర్యంలో షేక్ కార్పోరేషన్ చైర్మన్ ముక్తియార్‌కు సన్మానం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక సుందరాచార్యుల వీధిలోని అసారే షరీఫ్ నందు ఆదివారం అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వియస్ ముక్తియార్‌కి సన్మానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పలుమార్లు ముక్తియార్ కు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసి తెలపగా, ఈ పదవి ఇచ్చారని, కానీ ఆయన స్థాయికి ఈ పదవి తగినది కాదని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి పదవి ఆయనకు దక్కేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం టిడిపి రాష్ట్ర



కార్యనిర్వాహకకార్యదర్శిసురేష్‌నాయుడు మాటాడుతూ భవిష్యత్తులో ముక్తియార్ మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అనంతరం షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వి.ఎస్. ముక్తియార్ మాట్లాడుతూ షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా కడప జిల్లా కేంద్రంగా యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ మేళా వంటివి నిర్వహిం చడం, మహిళల కోసం కుట్టు శిక్షణ తరగతుల వంటివి నిర్వహించడం, ప్రభుత్వం నుండి రుణాలు పొంది స్వయం ఉపాధి పొందడం వంటి కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించనున్నామని వివరించారు. త్వరలో ప్రస్తుతం వున్న అషారే షరీఫ్ ను ఆధునీకరిం చడంతో పాటు, ప్రభుత్వ సహకారంతో కమ్యూనిటీ హాల్ కూడా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం వుందన్నారు. కార్యక్రమంలో వక్స్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మమ్మద్, ప్రభుత్వ ఖాజీ నజీర్, పలువురు మైనార్టీ ప్రముఖులు, అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ సభ్యులు బొల్లవరం బాషా, ఇక్బాల్ సాహెబ్, రాయల్ గౌస్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్మయారణ్య ఆశ్రమంలో 3 రోజులు ఆధ్యాత్మికోపన్యాసాలు



**ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్;** మండలపరిధిలోనిఎల్లాయపల్లె చిన్మయారణ్య ఆశ్రమంలో స్వామిని శీలానంద మాతాజీ, స్వామిని శ్రేయానంద మాతాజీల ఆధ్వర్యంలో3రోజులపాటుజరిగే ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఆదివారము నుండి ప్రారంభ మయ్యాయి.ఆశ్రమ శంకుస్థాపనకు స్వామి చిన్మయానంద భూమి పూజ చేసిన ఫిబ్రవరి 8ని పురస్కరించుకుని 3 రోజులపాటు భాగవతంలోని పురంజనోపాఖ్యానము, భగవద్గీతలోని గీతా పంచామృతం అనే విషయాలపై ఆధ్యాత్మికోపన్యాసాలు ప్రారం భమయ్యాయి. ఉదయం, సాయంకాలం వేళల్లో ఈ ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, స్వామి చిన్మయానంద పాదుకా పూజలు జరుగుతు న్నాయి. చిన్మయా మిషన్ ఏర్పాటై 75 సంవత్సరాలు పూర్తయిన వేళ వజ్రోత్సవ వేడుకలు ఈ ఏడాదంతా నిర్వహిస్తున్నామని మాతాజీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్మయారణ్య సెక్రటరీ శ్రీరాములు, ఈసీ మెంబర్లుకెవిరమణమూర్తి,సుబ్బ రాయుడు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లివెంకటరమణ,ఆశ్రమ ఆచార్యులు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# హార్సీ హిల్స్‌లోస్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల పర్వతారోహణ, ట్రెక్కింగ్

- ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ర్యాలీ
- గాలిబండలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించిన స్కాట్స్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా స్కాట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో 400 మంది స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, స్కాట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు హార్సీ హిల్స్ నందు ఆదివారం ఉదయం ట్రెక్కింగ్ ను నిర్వహించారు. స్కాట్స్ విద్యా విషయక క్యాలెండర్ ప్రకారం విద్యార్థులలో ధైర్య సాహసాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు పర్వతారోహణ,ట్రెక్కింగ్‌నునిర్వహించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.అనంతరం పర్యావరణాన్ని కాపాడమంటూ ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహనకల్పించడానికిర్యాలీచేపట్టారు. అనంతరంగాలిబండపరిసరప్రాంతాలలోప్లాస్టిక్ వ్యర్థాలను, గాజు ముక్కలను ఏరివేసి శుభ్రపరిచారు. అనంతరం హార్సీ హిల్స్ లోని స్కాట్స్ ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరిసరాలను శుభ్రం చేశారు.అనంతరం ఇక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో స్కాట్ సెక్రటరీ మాట్లాడుతూ 1959 మే 23న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ భీమసేన్ సాచర్ హార్సిలీ హిల్స్ నందు ఈ శిక్షణా కేంద్రానికి స్థలాన్ని కేటాయించడం జరిగిందని వివరించారు. అప్పటినుండి 8 జిల్లాలకు చెందిన రాయలసీమ విద్యార్థులే కాకుండా దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా ఇక్కడ శిక్షణ పొందడం జరుగుతోందని వారు తెలిపారు. శిక్షణ కేంద్రం నందు ప్రస్తుతం ఉన్న భవనాలు కూలిపోయే దశలో ఉన్నందున నూతన భవనాల నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ప్రహరీ గోడ నిర్మాణానికి, స్కాట్ భవనానికి నీటి సరఫరాను పునరుద్ధరించడానికి అధికారులకు విన్నవించాలని తీర్మానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పిరమిడ్ విన్యాసాలు పలువురిని ఆకర్షించాయి.సాంస్కృతికకార్యక్రమాలలో , పిరమిడ్ విన్యాసాలలో, పర్వతారోహణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యూ బి లక్ష్మీకర్, అసిస్టెంట్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు సిద్ధారెడ్డి, స్కాట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.



# అలపర్తి వారి "కెస్కో" సాహిత్యాభిషేకం అభినందనీయం

జిరసం అధ్యక్షులు మూల మల్లికార్జున రెడ్డి

**కడప టౌన్, మేజర్ న్యూస్** : ఒంటిమిట్ట కోదండ రాముడు, మహా ప్రవక్త మహమ్మద్ (స )జీవిత చరిత్ర, క్రీస్తు మార్గం, గౌతమ బుద్ధ,శ్రీ సద్గురు సాయి కృప మొదలగు భిన్నమైన రచనల ద్వారా సర్వమత సామరస్యాన్ని చాటి చెప్పి అలపర్తి పిచ్చయ్య చౌదరి తన మహోన్నత వ్యక్తిత్వాన్ని చాటుకున్నారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం గౌరవ సలహాదారులుగా ఉన్న చౌదరి ఇటీవల కాలంలో కొంత అనారోగ్యానికి గురై సంపూర్ణ ఆరోగ్యవంతులైన సందర్భంగా జిల్లా రచయితల సంఘం వారు ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా మండలి జాయింట్ సెక్రటరీగా పదవీ విరమణ చేసిన చౌదరి కడపలోకవితావిద్యా సాంస్కృతిక సేవా సంస్థ(కెస్కో) నెలకొల్పి లక్షలాది రూపాయల వెచ్చించి జాతీయ, రాష్ట్రస్థాయిలో కథ, కవిత, నవలా, విమర్శ,బాల సాహిత్యంలో ఏటా పురస్కారాలు ఇస్తున్నారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా కవితల పోటీలు,ఒక పేజీ కథలు, పోస్టు కార్డు కవితల పోటీల ద్వారా యువతకు సాహిత్యం పట్ల,భాషా పట్ల అభిరుచిని పెంచే కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పిచ్చయ్య చౌదరిని,ఆయన భార్యదుర్గభవానిని జిల్లా రచయితలసంఘంసభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ ప్రస్తుతం నా ఆరోగ్యం నిలకడగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని రచనలు చేయాలనే సంకల్పంతో ఉన్నానని, కెస్కో ద్వారా సాహిత్య కార్యక్రమాలు చేస్తానని, మా ఇంటికి వచ్చి



మా దంపతులను సన్మానించిన రచయితల సంఘం వారికి అభినందనలుతెలిపారు. దుర్గాభవాని మాట్లాడుతూ రచయితల సంఘం వారు జిల్లాలో పలు సాహిత్యకార్యక్రమాలుచేయడం అభినంద నీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, డాక్టర్ జి వి సాయి ప్రసాద్, డాక్టర్ అనుగూరు చంద్రశేఖర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# శనిగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- కాంగ్రెస్ నేత తులసిరెడ్డి డిమాండ్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** పప్పు శనిగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఏపిసిసి నేత తులసిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో పాటు యూరియా కొరత లేకుండా, ఎరువుల ధరలు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం పప్పు శనిగ పంటలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రాయలసీమ, ప్రకాశం జిల్లాలో రబీలో పప్పు శనిగ ప్రధానమైన పంట అన్నారు. రైతులు దాదాపు 11.50 లక్షల ఎకరాల్లో బుడ్డ శనిగ వేశారన్నారు. పంట దిగుబడి వచ్చినప్పటికీ ధర లేని కారణంగా రైతులు నష్టాన్ని చవి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మద్దతు ధర క్వింటా రూ.5875 ఉన్న, మార్కెట్ లో రూ.5000-5400 మధ్య కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనికి తోడు క్వింటా మీద 5 కేజీలు అదనంగా తీసుకుంటారని, దీంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయక పోవడం శోచనీయం అన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధరతో రైతులను ఆదుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా.సుబ్రమణ్యం, రామకృష్ణ, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేషు, బద్రీ, వినయ్, రైతులు పాల్గొన్నారు.

# స్వాతి నక్షత్రం సందర్భంగా విశేష పూజలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ఆదివారం పట్టణంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైఎంఆర్‌కాలనీలోనిఅవధూత దత్త పీఠం సత్యనారాయణస్వామివారి ఆలయంలోని సుదర్శన నరసింహ స్వామి వారికి, పట్టణంలోని సినీ హబ్ సమీపంలో, మండలంలోని నరసింహా పురంలో వున్న శ్రీ మహాలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి ఆలయంలోనూ స్వామి, అమ్మవార్ల కు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, పూజలునిర్వహించారు. పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# క్వాంటం వ్యాలీ హ్యాకథాన్‌లో ఆర్కేవ్యాలీ ఘన విజయం

- విజేతల ప్రతిభకు అభినందనలు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఘన విజయాలను సొంతం చేసుకున్నారు. ఈనెల 6న జరిగిన హ్యాకథాన్ లో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుని, ఆర్జియూకేటీ ప్రతిష్టతను మరింత మెరుగుపరిచారు. వివిద క్వాంటం అంశాలపై కొనసాగిన పోటిల్లో వివిధ మోడల్స్ ని ప్రదర్శించి తమ సాంకేతిక నైపుణ్యాన్ని, వినూత్న ఆలోచన శక్తిని చాటారు. ఆరు రాష్ట్రాల నుంచి దాదాపు 50 వేల మంది విద్యార్థులు పాల్గొన్న హ్యాకథాన్ లో ఉత్తమంగా ఎంపికైన 100 జట్లు జాతీయ స్థాయి గ్రాండ్ ఫైనల్స్ కీ అర్హత సాధించాయి. ఆయా జట్ల నుంచి 600 మంది యువ ఆవిష్కర్తలు తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు ప్రతి సమస్యకు రూ.50 వేలు నగదు బహుమతి, రన్నర్స్ అప్ లకు రూ.30 వేలు నగదు, జాతీయ స్థాయి గుర్తింపు, సర్టిఫికేట్ లు అందజేశారు. విజేతలకు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, అధికారులు జీ.రమేష్, సుధాకర్ రెడ్డి, భాస్కరయ్య లు అభినందించి క్వాంటం సాంకేతికత రంగంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# నాణ్యమైన మల్టీ స్పెషాలిటీ వైద్యానికి చిరునామాగా అర్జున్ హాస్పిటల్

## హాస్పిటల్ ఛైర్మెన్ డాక్టర్ అవ్వారు అర్జున్ కుమార్



**కడప టౌన్, మేజర్ న్యూస్:** కడప నగరంలోని కోఆపరేటివ్ కాలనీలో ఉన్న అర్జున్ హాస్పిటల్ తక్కువ సమయంలోనే ప్రజల విశ్వాసాన్ని సంపాదించింది. మల్టీస్పెషాలిటీవైద్యసేవలకు నమ్మకమైన కేంద్రంగా ఎదిగింది. ఆదివారం ప్రథమ వార్షికోత్సవం సంధర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్, ఐసీయూ సేవలతో పాటు ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, ఆధునిక కాస్మెటిక్ చికిత్సలను ఒకే చోట అందించడం ఈ హాస్పిటల్ ప్రత్యేకత.

అత్యవసర వైద్యం, క్రిటికల్ కేర్ ...సీనియర్ ఫిజిషియన్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డా. అర్జున్ కుమార్ అవ్వారు ఆధ్వర్యంలో 24 గంటల ఎమర్జెన్సీ సేవలు, ఐసీయూ, వెంటిలేటర్ సపోర్ట్, విషపూరిత కేసులు, శ్వాసకోశ సమస్యలు, హృదయ సంబంధిత అత్యవసర పరిస్థితులకు సమర్థవంతమైన చికిత్సలు అందిస్తున్నారు.

ఎముకలు, కీళ్లకు ఆధునిక చికిత్స...అర్జున్ హాస్పిటల్‌లో ఆర్థోపెడిక్ విభాగం ఎముకలు, కీళు, వెన్నెముక సమస్యలకు ఆధునిక వైద్యం అందిస్తోంది. రోడ్డు ప్రమాదాలలో గాయాలు, ఫ్రాక్చర్లు, మోకాలినొప్పులు, కీళ్లమసకబారటం, వెన్నునొప్పులు, మెడ నొప్పులకు శస్త్రచికిత్స, శస్త్రచికిత్స అవసరం లేని చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

జనరల్‌సర్జరీశస్త్రచికిత్సలు...జనరల్‌సర్జరీ విభాగంలో పేగుల సమస్యలు, అపెండిసైటిస్, హెర్నియా, గాల్‌బ్లాడర్‌సమస్యలు, చిన్నపెద్దశస్త్ర చికిత్సలు అనుభవజ్ఞులైనసర్జన్లచేతనిర్వహించబడు తున్నాయి.

గైనకాలజీ, మహిళల ఆరోగ్య సంరక్షణ...డా.శిరీష రాటల ఆధ్వర్యంలో గైనకాలజీ విభాగం మహిళల ఆరోగ్యసమస్యలకుసమగ్రపరిష్కారాలను అందిస్తోంది. గర్భధారణ సంరక్షణ, ప్రసవ సేవలు, పీసీఓఎస్, మాసిక ధర్మ సమస్యలు, ఇన్ఫెర్టిలిటీ సమస్యలకుప్రత్యేకశ్రద్ధతోచికిత్సలు అందిస్తున్నారు. మహిళలశారీరక, మానసిక ఆరోగ్యాంపై సలహాలు, చికిత్సలు అందించడం ఈ విభాగం ప్రత్యేకత.

ఈఓహ్ ఎస్తేటిక్స్ సౌందర్య వైద్యానికి కొత్త ప్రమాణాలు...హాస్పిటల్‌లోని ఈఓహ్ ఎస్తెటిక్స్ విభాగంద్వారా కాస్మెటిక్ గైనకాలజీ, కాస్మెటిక్ డెర్మటాలజీ, ప్లాస్టిక్ సర్జరీ సేవలు అందుబాటులో ఉన్నాయి. చర్మసౌందర్యచికిత్సలు, హెయిర్ ట్రీట్మెంట్స్, లేజర్ విధానాలు, ఫేస్ రీజువెనేషన్ వంటి చికిత్సలుఅంతర్జాతీయప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయి. నాణ్యమైన వైద్యం, అనుభవజ్ఞులైన వైద్యులు, ఆధునికపరికరాలు, రోగి, కేంద్రిత సేవలతో అర్జున్ హాస్పిటల్ కడప జిల్లా ప్రజలకు సంపూర్ణ వైద్యసేవల కేంద్రంగామారుతోంది. ఒకేచోట అన్ని విభాగాల చికిత్సలుఅందించడం వల్ల ప్రజలు సౌకర్యంగా, నమ్మకంగావైద్యం పొందగలుగుతున్నారు.

# శ్రీ నాగ క్షేత్రం ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే మాధవి శంకుస్థాపన



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** నగరంలోని ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలో వెలసిన శ్రీ నాగ క్షేత్రం ఆలయ నిర్మాణ పనులకు కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఆదివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికత మానసిక ప్రశాంతతకు మార్గమని, ఆలయాల నిర్మాణం వల్ల సమాజంలో భక్తిభావం పెంపొందుతుందని వారు పేర్కొన్నారు. ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న ఈ ఆలయం త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీసభ్యులు, స్థానికనాయకులుభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సైని కలిసిన మైనారిటీ నేతలు

## - వివిధ అంశాలపై ప్రత్యేక నిఘా పెట్టండి



**వేంపల్లె మేజర్ న్యూస్:** బదిలీపై వేంపల్లెకు విచ్చేసిన ఎస్సై తాయార్ హుస్సేన్ ని టిడిపికీ చెందిన మైనార్టీ నేతలు కలిశారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై ని శాలువ కప్పి సత్కరించారు. అనంతరం వివిధ అంశాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతలపై దృష్టి సారించాలని ఎస్సైని కోరారు. అలాగే విద్యా సంస్థల ప్రాంతాల్లో పోలీస్ నిఘా ఏర్పాటు చేయాలని మైనార్టీ నేతలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నేతలు పీరా సాహెబ్, డా.కరిముల్లా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిభందనలు తప్పనిసరి పాటించాలి

## - సిఐ టి.నరసింహులు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** వాహనదారులు ట్రాఫిక్ నిభందనలు తప్పనిసరి పాటించాలని వేంపల్లె సిఐ టి.నరసింహులు ఆదేశించారు. ఆదివారం పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో హెల్మెట్‌తప్పనిసరివాడాలని, వాహనపత్రాలు కలిగి ఉండాలన్నారు. వాహనదారునికీ హెల్మెట్ అనేది ప్రాణ రక్షక సాధనం అన్నారు. అలాగే ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని, మైనర్ లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు నిభందనలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# వైభవంగా సింహాద్రిపురంలో స్వాతి నక్షత్ర పూజలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలోఆదివారంస్వాతినక్షత్ర పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ స్వాతి నక్షత్రం వచ్చిందంటే లక్షలాదిమందిలో భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వెలసిన అహోబిలం లక్షలాదిమంది దర్శించుకునేందుకు వెళుతూ ఉంటారు. అలాగేమాఘమాసం బహుళ సప్తమి, స్వాతి శుభ నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వామివారికి జలాభిషేకం, పంచామృత అభిషేక పూజలు ఘనంగా భక్తులు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం శాస్త్రోక్తంగానిర్వహించింది. ఉదయంనుంచేభక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా, ఆలయ ప్రాంగణమంతా భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది సముచిత ఏర్పాట్లు చేశారు. ఈ స్వాతి నక్షత్ర పూజలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసిందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఒత్తిడిని అధిగమించి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలి



- ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి సూచనలు
- అట్టహాసంగా న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు
- పాఠశాల నిర్వాహకులు ఎన్.రామకృష్ణారెడ్డి, మంజుల ఆధ్వర్యంలో సంబరాలు

**మదనపల్లె, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎస్బిఐ కాలనీ నందు గల న్యూలిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మరియు న్యూ లిటిల్ స్మార్ట్ కిడ్జ్ ఏసీ క్యాంపస్ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం అట్టహాసంగా జరిగాయి. న్యూ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ వ్యవస్థాపకులు ఎన్.రామకృష్ణా రెడ్డి, మంజుల ఆధ్వర్యంలో ఆర్.ఆర్ ఫంక్షన్ హల్ నందు జరిగిన ఈ వేడుకలకు రేవతి ఫౌండేషన్ ఆర్గనైజర్, హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డిలు హాజరయ్యారు. ఎన్ఎల్ఎఫ్ హైస్కూల్ 44వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులు, చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రామ్మూర్తి, ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులను సన్మార్గంలో నడిపించి ప్రయోజకులుగా మార్చడం లో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. బాల్యం నుండే విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక స్పృహ పట్ల అవగాహన పెంపొందించా లన్నారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా మాత్రమే ఉజ్వల భవిష్యత్తును అందుకోగలరని సూచించారు. నేడు విద్యారంగంలో కూడా తీవ్రమైన పోటీ నెలకొన్నదని ఒత్తిడిని అధిగమించి క్రమశిక్షణతో రాణించినప్పుడు మాత్రమే ఉత్తమ ఫలితాలు సాధనలో అగ్రభాగాన నిలుస్తారని పేర్కొన్నారు. అనంతరం ఎన్ఎల్ఎఫ్ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి, మంజులలు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా ఆల్ రౌండర్స్ గా తీర్చిదిద్దడంతోపాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలు సాధించడంలో అగ్రభాగాన నిలవడంతోపాటు విద్యార్థులను ఉన్నత చదువులకు రాణించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఎన్.ఎల్.ఎఫ్ లో అభ్యసించిన ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత పదవులను, ఉద్యోగాలను అలంకరించి రాణించడం జరుగుతుందని గుర్తు చేశారు. విద్యార్థులకు చదువు తోపాటు, క్రీడలు, ఆటపాటలు, క్విజ్ పోటీలతో ప్రతిభను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ నాలుగు దశాబ్దాల ప్రయాణంలో తమకుఅండగానిలిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ అందరూ సహాయ, సహకారాలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



# గిరిజనులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం

**కె వి పల్లి, మేజర్‌న్యూస్ :** కె.వి పల్లి మండలం సొరకాయలపేట గ్రామంలో గిరిజన సహకార సంస్థ వారి తో కలసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాసులు ఆధ్వర్యంలో గిరిజనులకు అటవీ హక్కుల గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులుతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గుర్తింపు కార్డు కలిగిన గిరిజనులు మాత్రమే అడవిలో లభించే ఫలసాయ ఉత్పత్తులను సేకరించి గిరిజన సహకార సంస్థ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు అర్హులని తెలిపారు. ఇతరులకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ ఉత్పత్తులు సేకరించే సమయంలోనూ, కొనుగోలు కేంద్రానికి సరుకులు తీసుకొచ్చే వేళ గుర్తింపు కార్డు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. అటవీ నియమాలు ఉల్లంఘించినా, అడవి జంతువులకు హాని కలిగించినా కార్డు రద్దుతో పాటు కఠినచర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రెజరర్ టేకుమందా రెడ్డప్ప, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ తిరుమల శెట్టి రమణ, టేకుమంద లక్ష్మయ్య, గిరిజనసహకార సంస్థ గోడౌన్ ఇంచార్జ్ సి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## మహా శివరాత్రి కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 15నజరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆదివారంమండలంలోనికామనూరుగ్రామంలోఎమ్మెల్యే స్వగృహంలో శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.వి. రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలకమండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారివారుఆలయచైర్మన్ఆలయ మర్యాదలతో మహాశివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే కు ఆహ్వానం పలికారు. ఆలయ అభివృద్ధి మరియు మహాశివరాత్రి ఉత్సవాల గురించి వివరించారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తన సహాయ సహకారములు అందిస్తానని శాసనసభ్యులు తెలిపారు.

## బాధ్యతగా రైతులకు సేవలందిస్తా

### – ఏబిఆర్ ఎస్ రైతు విభాగం జిల్లా కార్యదర్శిబండి మల్లారెడ్డి



**రాజుపాళెం, మేజర్ న్యూస్:** అఖిలభారత రెడ్ల సంఘం ద్వారా రైతు విభాగాన్ని బలోపితం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఏబిఆర్ఎస్ రైతు విభాగం జిల్లా కార్యదర్శి బండి మల్లారెడ్డి పేర్కొన్నారు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వాసుదేవపురం గ్రామానికి చెందిన బండి మల్లారెడ్డిని రైతు విభాగం జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు అఖిలభారత రెడ్ల సంఘం రైతు విభాగం జిల్లా అధ్యక్షులు చాపాటి సుదర్శన్ రెడ్డి తెలిపారు ఆయనకు నియామక పత్రాన్ని అందించామన్నారు ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ రైతు విభాగం ద్వారా రెడ్ల రైతులను అన్ని విధాల అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తానన్నారు వారికిచేదోడు వాదోడుగా నిలిచి రెడ్ల సంఘం రైతు విభాగం ద్వారా సహాయ సహకారాలుఅందిస్తామన్నారు ఈనియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శకుంతల రెడ్డి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు చాపటి సుదర్శన్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

## జాతీయ రహదారిలో ట్రాక్టర్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో డ్రైవర్ మృతి





**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కడపకర్నూలుజాతీయ రహదారిలో ట్రాక్టర్ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో డ్రైవర్ బాబు అక్క డికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకెళితే ఆదివారం తెల్లవారు జామున ప్రొద్దుటూరు మండలం చెన్నమ్మ రాజు పల్లె గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మరియు ఓనర్ అయిన వరికూటి బాబు ప్రొద్దుటూరు నుండి ఇటుకలను లోడు చేసుకుని ఆళ్లగడ్డ వైపు వెళుతుండగా కడప కర్నూలు జాతీయ రహదారిలోని కానగూడురు సమీపంలోని బయనపల్లె మెట్ట వద్ద ఇటుకుల ట్రాక్టర్ను వెనుక వైపు నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లడంతో ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ బాబు (45) అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే స్థానికులు సమాచారం అందివ్వడంతో ప్రోక్లైన్ ద్వారా ట్రాక్టర్‌ను తొలగించి , మృత దేహంను ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఏదైనా సాధించాలంటే సానుకూల ఆలోచనలతో ఉండాలి

- కష్టపడి చదివితే సాధించలేనిదంటూ ఏమీ ఉండదు
- పదవ తరగతి వీడ్కోలు సభ
- మాజీ ఎమ్మెల్యే డా" వి. శివ రామకృష్ణారావు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల లోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే డా" శివరామకృష్ణ రావు, డా"మార్కారెడ్డి,పాఠశాలఫౌండర్ఆర్. రామానుజులు మరియు పాఠశాల కరెస్పాండంట్ డా" ఆర్, వి రామకృష్ణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా"శివరామకృష్ణరావు 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు ఏమి సాధించాలన్నా సానుకుల ఆలోచనులతో ఉండాలి. అప్పుడే మనం అనుకున్నది సాధిస్తాం. దానికి గాను మన మనసును మన ఆధీనంలో ఉంచుకోవాలి అని తెలిపారు. అనంతరం డా"మార్కా రెడ్డి మాట్లాడుతూ మనం ఏది సాధించాలన్న ఆరోగ్యం ముఖ్యం అని దానిని కాపాడుకున్నప్పుడే బాగా చదవగలరు అని తెలిపారు. దాని కోసం ధ్యానం చేయాలని, జరగబోవు పరీక్షలు బాగా రాయాలి అని విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపారు. అలాగే పాఠశాల ఫౌండర్ రామానుజులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పు పాఠాలు బాగా అవగాహన చేసుకొంటే పరీక్షలు చాలా సులభంగా భయం లేకుండా రాయొచ్చు అని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల కరెస్పాండంట్ డా,, ఆర్ వి రామకృష్ణ మాట్లాడుతూ కష్టేఫలి "కష్టపడితే సాధించలేనిదంటూ ఏమి లేదు" అని పదవ తరగతి తర్వాత భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కళ్యాణి మాట్లాడుతూ జీవితంలో పదవ తరగతి మొదటి సర్టిఫికెట్ అని ఇష్టంతో కష్టపడి చదవాలి అని తెలిపారు. పదవ తరగతివిద్యార్థులు వారి జ్ఞాపకాలతో భావద్వేగానికి గురి అయ్యి ఇంతటి శ్రద్ధ తీసుకుంటున్న పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు దొరకడం మా అదృష్టం అని, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాలఇంచార్జ్శ్రీకేశవ రాయుడు,సీబీఎస్ఈ వైస్ ప్రిన్సిపాల్ శ్రీ మతి నమిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## విఆర్ఎ మణి దాడి చేసిన వారు అరెస్ట్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని ఓబనపల్లి హరిజన వాడ గ్రామానికి చెందిన వీఆర్ఎ కనుపర్తి మణియ్య అనే అతను 2026 ఫిబ్రవరి 4వ తేదీన తన యొక్క విఆర్ఎ విధులు రైల్వే కోడూరు మరో అఫీస్ నందు ముగించుకొని మోటార్ సైకిల్ లో ఇంటికి వెళ్తూ రాత్రి సుమారు 7 గంటల సమయంలో టౌన్ లోని చిట్వేలి రోడ్ నందు గల ప్లై ఓవర్‌పైన వెళ్ళుతున్న సమయంలో గ్రామంలో పాత కక్షలు మనస్సులో పెట్టుకొని ఇద్దరు వ్యక్తులు అతనిని అడ్డగించి అతనిపై కారంపొడి చల్లి కత్తితో పైపు తో దాడి చేసి చంపుటకు ప్రయత్నించారని సదరు మణెయ్య స్థానిక యు పి యస్ క్రైం నెంబర్ 24/2026యు/యస్126(2),109(1) ఆర్/డబ్యూ 3(5) గా కేసు నమోదు చేశారు. సదరు కేసులో గాయపడినటువంటి మణియ్య తిరుపతి హాస్పిటల్ నందు చికిత్స పొందుచూ వున్నాడు. అతని యొక్క ఆరోగ్య పరిస్థితి నిలకడగా వున్నది. సదరు కేసు యొక్క దర్యాప్తు లో భాగంగా ఈ దినం అనగా 2026 ఫిబ్రవరి వ తేదీ ఉదయం ఆదివారం 8.15 గంటలకు స్థానిక ఇన్స్పెక్టర్ అయిన సి చంద్రశేఖర్ తన సిబ్బంది తో కలిసి కోడూరు మండలంలోని అనంతరాజు పేట గ్రామం నందు గల కడప టు తిరుపతి రోడ్ కు ప్రక్కనే గల సాయి బాబా గుడి వద్ద ఓబనపల్లి హరిజనవాడ గ్రామానికి చెందిన ఈనరాతి శ్రీనివాసులు, వయస్సు43 సంవత్సరములు , అతని తమ్ముడు అయిన ఈనరాతి కుల శేఖర్, వయస్సు 30 సంవత్సరముల గల అనువారిని శాక సౌఖ్యంగా పట్టుకొని అరెస్ట్ చేసి ముద్దాయిలను కోర్ట్ నందు హాజరుపెట్టారు.నేర స్థలములో ముద్దాయిల యొక్క ఐరన్ పైపు, కత్తి, కారం పొడి, చెప్పులు టోపీ స్వాధీనంచేసుకున్నారనిసిఐతెలిపారు. ముద్దాయిలు నేరం చేయుటకు ఉపయోగించిన అను నెంబర్ గల పాయిజన్ ప్రో మోటార్ సైకిల్ ను స్వాధీనం ఏ పి 39.సిడి 0454 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నదని సి ఐ చంద్రశేఖర్ తెలిపారు

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ ఆధ్వ ర్యంలో జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఆదివారం ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ప్రముఖ వైద్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా 200 మంది రోగులకు ఉచితంగా పండ్లు పంపిణీ చేసా మని రోటరీ క్లబ్ అధ్యక్షులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి మాటాడుతూ నిరుపేదలైన ప్రభుత్వవైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నం దుకు చాలా ఆనందంగా ఉందని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినరోటరీ క్లబ్, కుటుంబ సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తూ రోటరీ క్లబ్ సేవలు ఆదర్శనీయమని రోటరీ సేవలలో పాల్గొనే అవకా శంతనకు కల్పించి నందుకుమన ప్రభుత్వ వైద్యశాల లో ఇటువంటిసేవలుచేయడం అభినంద నీయమని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గండ్లూరు శ్రీధర శర్మ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నరసింహా రొటేరియన్ గుర్రం రామకృష్ణ శివోహం అన్న ప్రసాద సేవా సంఘం ఉపాధ్యక్షులు ఎం విష్ణు నారాయణ పాల్గొన్నారు.

## లోకా సమస్త హ్యూమన్ రైట్స్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** లోకా సమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ ఫౌండర్, నేషనల్ చైర్మన్ జి.పీ. నరసింహులు ఆదేశాల మేరకు ఆదివారం సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగానిర్వహించారు.ఈకార్యక్రమాన్ని రాయలసీమ చైర్మన్ సి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించగా సంస్థ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలలో పనిచేస్తున్న సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ స్టేట్ చైర్మన్జె.శ్రీనివాసులు, ఏపీ స్టేట్ మహిళా విభాగం లీగల్ అడ్వైసర్ సీ.వి. జయలక్ష్మి, ఏపీ స్టేట్ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ రెడ్డి ప్రసన్న, రాయలసీమ చైర్మన్ సి. శ్రీనివాసులు, రాయలసీమ అడ్వైజర్ వై. రామిరెడ్డి, కడప జిల్లా మహిళా విభాగం వైస్ చైర్మన్ టి. శిల్ప చేతుల మీదుగా ఐడీ కార్డులు పంపిణీ చేశారు. సభ్యులు మాట్లాడుతూ సంస్థ విధి విధానాలు, మానవ హక్కుల పరిరక్షణలో లోకా సమస్త హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పాత్ర, భవిష్యత్తు కార్య చరణపై సభ్యులకుఅవగాహనకల్పించారు.ప్రజా సమస్యలపై చట్టబద్ధంగా పోరాటం చేయాలని, సంస్థ పేరును మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా వైస్ చైర్మన్ ఎన్. సుధీర్‌కుమార్,జిల్లాజాయింట్‌సెక్రటరీ పి.సత్యనారాయణ,ప్రొద్దుటూరు నియోజక వర్గ జనరల్ సెక్రటరీ డి. శ్రీధర్, ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్‌మెంబర్ఎం.వి. కుమార్, ప్రొద్దుటూరు టౌన్ యూత్ జాయింట్ సెక్రటరీ, ప్రొద్దుటూరు టౌన్ వైస్ చైర్మన్లు కిరణ్ అరుణ్ కుమార్, ప్రొద్దుటూరుటౌన్ సెక్రటరీ పెసల సుబ్బరాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎల్లయ్య పాల్గొన్నారు.

# రాజ్యాధికారం కోసం బీసిలందరూ ఐక్యం కావాలి

■ బిసిలకు రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ ■ సింహగర్జన సభను విజయవంతం చేద్దాం ■ బిసివై పార్టీ ఇంచార్జీ సూరే నిర్మలా యాదవ్

**వేంపల్లె మేజర్ న్యూస్:** రాజ్యాధికారం కోసం బీసిలందరూ ఐక్యం కావాలని భారత చైతన్య యువజన(బిసివై)పార్టీ పులివెందుల నియోజక వర్గం ఇంచార్జీ సూరే నిర్మలా యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక నేతలతో కలిసి బీసీ సింహగర్జన సభకు సంబంధిత పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ బిసిల హక్కులు, సంక్షేమ, రక్షణకు బిసివై వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ కృషి చేస్తున్నారన్నారు. దీనికి అణుగుణంగా బిసివై పార్టీని స్థాపించారన్నారు. విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థలు, చట్టసభల్లో



బీసీలకు44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ప్రత్యేకించి బీసిలరక్షణకుచట్టం అమలు చేయాలని డిమాండ్‌చేశారు. దీంతోపాటురాజధాని ప్రాంతంలో వెయ్యి ఎకరాల భూ స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వివిధ బిసి వర్గాల కార్పొరేషన్ లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. వీటి అమలు సాధనకు బిసివై పార్టీ ఆధ్వర్యంలో బిసి సింహగర్జన సభనుఏర్పాటు చేశారని, ఈనెల 22న గుంటూరు,నాగార్జునవిశ్వవిద్యాలయం సమీపం లోని పూలే- అంబేద్కర్ ప్రాంగణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు పెద్ద ఎత్తున హజరై సభను విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ యాదవ్, సురేష్ యాదవ్, నాగార్జున యాదవ్, సుబ్బారావు, నాగేంద్రర్ యాదవ్, రమాదేవి పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమశేఖర రెడ్డి కోరారు. ప్రజల సంక్షేమం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల విజయవంతమైన అమలు ప్రభుత్వ ఉద్యోగుల సమర్ధ సేవలపైనేఆధారపడిఉన్నదని,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, విధి నిర్వహణలో ఎదురయ్యే అనేక సమస్యలను తట్టుకొని ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం సేవలందిస్తున్నారని, ఈ నేపథ్యంలో, ప్రభుత్వ ఉద్యోగుల కష్టనష్టాలను పరిగణనలోకి తీసుకొని ప్రణాళికాబద్ధమైన నియామకాలు, పదోన్నతులు, జీతభత్యాలు మరియు సంక్షేమ పథకాలు అమలు చేయవలసిన అవసరం ఉందని వివరించారు. శాస్త్రీయ ప్రాతిపదికన అన్ని శాఖలలో ప్రత్యక్ష నియామకాలు చేపట్టాలని, ప్యానెల్ సంవత్సరం వారీగా అర్హత కలిగిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని,



స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రత్యేక డిపార్ట్మెంటల్ సర్వీస్ రూల్స్ రూపొందించాలని, అన్ని శాఖలలో పనిచేస్తున్న టీచింగ్ నాన్-టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులని రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో కాంట్రాక్టు విధానం మరియు అవుట్ సోర్సింగ్విధానాన్నిపూర్తిగా రద్దు చేయాలని, అలాగే కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, ప్రస్తుతం అవుట్‌సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ఉద్యోగులకు సమాన పనికి సమాన జీతం సూత్రం ప్రకారం, సంబంధిత కేడర్‌కు వర్తించే పేస్కేలు మరియు అలవెన్సులు చెల్లించాలని, నియమిత కాలపరిమితిలో పే రివిజన్ కమిషన్ ఏర్పాటు చేసి ఉద్యోగుల జీతభత్యాలను సవరించాలని కోరారు. ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్య సేవల విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. పది సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కుటుంబానికి గృహ నిర్మాణం కొరకు కనీసం ఐదు సెంట్ల స్థలం కేటాయించాలని, విద్యాహక్కు చట్టం, నూతన జాతీయ విద్యా విధానంలో భాగమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష విషయంలో చట్ట సవరణ చేసి, ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం, సెర్ఫ్ (వెలుగు), కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు తదితర సొసైటీ పరిధిలో 10 సంవత్సరాలకు పైగా పని చేస్తున్న ఉద్యోగులందరి సర్వీసును క్రమబద్ధీకరించి, వారిని సంబంధిత ప్రభుత్వ శాఖలలో విలీనంచేయాలనికోరారు. ఈవిషయాలపై ఆదివారంసంఘం సభ్యులతో కలిసి వినతిపత్రం విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపామని తెలిపారు.

# ఏఐతో అవకాశాలను అందిపుచ్చుకోండి

■ ఏ ఐ టెక్నాలజీపై విద్యార్థులు పట్టు సాధించాలి ■ రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ పిలుపు

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఏ.ఐ. అందించే అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు అభివృద్ధి బాటలో పయనించాలని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ పిలుపునిచ్చారు. పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ మరియు ప్రాంప్ట్ ఇంజనీరింగ్ ఐదు రోజుల శిక్షణ ముగింపు సమావేశం ప్రిన్సిపల్ శామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, సి.పి.డి.సి. సభ్యులు సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఏ.ఐ. టెక్నాలజీ పై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. శామ్యూల్ డేవిడ్ రాజ్ సమావేశంలో మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళాశాల విద్యాశాఖ కమిషనర్ నారాయణ భారత్ గుప్త, దీనిని స్పాన్సర్ చేసిన వేంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఈ ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలను నూతనంగా ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ లో అభ్యసించవలసినదిగా విద్యార్థినులను కోరారు. డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ సులోచన మాట్లాడుతూ పుస్తక పఠనం మరిచిపోవద్దని, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ వంటి వినూత్న సాంకేతిక విధానాలను తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునేలావినియోగించు కోవాలని తెలియ చేసారు. ఈఐదురోజులశిక్షణలోప్రాంప్ట్ ఇంజనీరింగ్ ద్వారా "మొబైల్ యాప్" తయారు చేయడం,



ఏ.ఐ. టూల్స్ వుపయోగించి, "పి.పి.టి."లు, "పోస్టర్లు", "కరపత్రాలు", సునో ఏ.ఐ. సాంకేతిక తనుపయోగించి "కళాశాల గేయం" తయారు చేయడం వంటి విషయాలు నేర్చుకున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సమావేశంలో సి.పి.డి.సి.సభ్యులు సుధాకర్ కళాశాల అధ్యాపకులు డా. ఎం.వి. సులోచన , పి.వి.ఎస్. శోభన్ బాబు, మల్లిఖార్జున రావు, ఆఫీస్ సిబ్బంది సునీల్, సుధీర్, గురుప్రసాద్, శ్రీమతి దివ్య పాల్గొన్నారు.

# చట్టం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం

■ పేద శ్రామికులకు ఉపాధి హామీ ప్రణాధారం ■ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ఇర్ఫాన్ భాష



**రాజుపాళెం,మేజర్‌న్యూస్;** పేద శ్రామికులకు ఆసరాగా నిలుస్తున్నజాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చే ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు గ్రామీణ శ్రామికులు సిద్ధం కావాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ ఇర్ఫాన్ భాష పిలుపునిచ్చారు ఆదివారం తొండల దిన్నె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాషా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేద శ్రామికులకు ప్రాణాధారమని కోట్లాది గ్రామీణ కుటుంబాలకు జీవన భరోసా కల్పించే పథకం అన్నారు ఈ పథకం చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు గతంలో ఈ పథకం ద్వారా శ్రామికుల కూలీల ఖర్చులు పరికరాలు రవాణా పనులు నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం100 శాతం ఖర్చులు భరించేదన్నారు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త విధానంలో పనుల నిర్వహణకు సంబంధించి కేంద్రం 60 శాతం అందిస్తే రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా 40 శాతం ఇవ్వాలనే భారం మోపుతుందన్నారు దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం పై ఆసక్తి తగ్గి ఈ పథకం సహజంగానే నిర్వీరమయ్యే ప్రమాదం ఉందన్నారు ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించి స్వాతంత్ర ఉద్యమానికి ఘోర అవమానం చేస్తుందన్నారు గ్రామాల్లోఏ పనులు కావాలన్నా నిర్ణయాధికారం గ్రామ సభలకు ఉండాలని ఢిల్లీ నుంచి నిర్ణయాలు తీసుకొనే వీబీజీ రామ్ జీచట్టాన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు పొలాల్లో పనిచేస్తున్న శ్రామికులతో ఇర్ఫాన్ భాష మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులుఅబ్దుల్ రషీద్ కార్యదర్శి ఎల్లయ్య కాంగ్రెస్ నాయకులు చింతకుంట నన్నే బా షేక్ మౌలాలి ఖాలందర్ కార్యకర్తలు పాల్గొన్నారు

# రెవిన్యూ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం



– తహసిల్దార్ హరికుమార్

**కలికిరి మేజర్‌న్యూస్:** రెవిన్యూ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రెవిన్యూ సిబ్బంది కృషి చేయాలని తహసిల్దార్ హరి కుమార్ ఆదేశించారు. ఆదివారం మండలంలోని గుట్టపాలెం సచివాల యంలో రైతుల పాసుపుస్తకాలలో రైతుల వ్యక్తిగత సమాచారాన్ని సరి చేసే కార్యక్రమంలో భాగంగా రైతుల ఆధార్ కార్డు తండ్రి పేరు భూముల వివరాలు ఫోన్ నెంబర్లు పరిశీలించి ఏవైనా తప్పులు ఉంటే సరిచేసి ఏప్రిల్ నెలలో రైతులకు కొత్త పాసుబుక్కులు పంపిణీ చేయడానికి రెవెన్యూ సిబ్బంది కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రి సర్వే డిటి వెంకటరమణారెడ్డి, వీఆర్వో లు దశరథ, ప్రసాద్ రెడ్డి, శిల్పకుమారి,సచివాలయ సిబ్బంది, వీఆర్ఏ నరేష్, ప్రజలు పాల్గొన్నారు.

# పిటియం మాజీ సర్పంచ్ సుబ్బరాయప్ప మృతి



**పెద్దతిప్పసముద్రం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం పిటియం మాజీ సర్పంచ్ కే. సుబ్బరాయప్ప(65)అనారోగ్యంతోఆదివారం సాయంత్రం మృతి చెందారు. గతంలో టిడిపి సీనియర్ నాయకుడిగాపార్టీకిసేవలుఅందించి అదేవిధంగా మాజీ సర్పంచ్ గా పెద్ద తిప్ప సముద్రం అభివృద్ధికి ఎంతో కృషి చేసి అటు ప్రజల్లో ఇటు నాయకుల్లో మంచి గుర్తింపు పొందారు. అయితే అనారోగ్యంతో తన నివాసం లో మృతిచెందారు. కత్తి సుబ్బరాయప్ప మృతిచందడంతో పెద్ద తిప్ప సముద్రం మండలంలోని పలువురు కూటమినాయకులుతమసంతాపాన్నివ్యక్తం చేశారు.

# సబ్ జూనియర్ షూటింగ్ బాల్ జిల్లా స్థాయి ఎంపికలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** కడప జిల్లా షూటింగ్ బాల్ బాలురకు డాక్టర్ బి.ఆర్అంబేద్కర్‌గురుకులపాఠశాల బెస్తవారిపల్లి పులివెందుల తాలూకా లో నిర్వహించడం జరిగినది దీనికి ముఖ్య అతిథులు పిడి ఫ్రాంచెస్ రవికుమార్ పిడి రామిరెడ్డి పిఈ టి సూర్యకుమార్ షూటింగ్ బల్ ట్రెజరీ శౌరి కుమార్ సీనియర్‌ప్లేయర్ నాగరాజు జిల్లాజట్టును ఎంపిక చేయడం జరిగింది ఎంపికైన తుదిజట్టు ఈనెల14,15తేదీన సత్తెనపల్లి మండలంపలనాడుజిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటాది అని కడప జిల్లా షూటింగ్ బాల్ ప్రెసిడెంట్ చల్లారాజగోపాల్ కార్యదర్శి అనిల్‌పత్రికాప్రకటనఇవ్వడం జరిగింది

# రైల్వే స్టేషన్ మేనేజర్‌ను కలిసిన ఎస్సీఆర్ కన్సల్టివ్ కమిటీ సభ్యులు

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప రైల్వేస్టేషన్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎల్. మోహన్ రెడ్డిని సౌత్ సెంట్రల్ రైల్వే కన్సల్టివ్ కమిటీ సభ్యులు, (గుంతకల్లురైల్వేడివిజన్)బీజేపీనాయకులు సిందే రాజాభాస్కరరావు, పద్మావతి బాయి,కృష్ణారెడ్డి, జి.ఎస్.టి లక్ష్మణ్ రావు, వెంకటేశ్వర్లు కలిశారు. ఆయనకు శ్రీ భగవాన్ రామగిరి బాబా చిత్రపటాన్ని అందజేశారు. అలాగే రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ జనార్దన్‌ను కలిశారు. కడప రైల్వే స్టేషన్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి రైల్వే మేనేజర్ మోహన్‌రెడ్డికి కమిటీసభ్యులుతెలిపారు. ప్లాట్‌ఫారంనెంబర్1,2లలోప్రయాణీకుల సౌకర్యార్థం బాత్‌రూములునిర్మించాలనికోరారు. నంద్యాల-రేణిగుంటమార్గంలో నడుస్తున్న డెమో ట్రైన్‌లో కూడ బాత్రూమ్స్, టాయిలెట్స్ లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు. రైల్వే స్టేషన్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని మేనేజర్ కు కమిటీ సభ్యులు తెలిపారు



# మృత్యుంజయ యజ్ఞం నిర్వహించిన కడప ఎమ్మెల్యే



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** శ్రీరామ శోభాయాత్రలోజరిగిన విషాదం పునరావృతం కాకుండా నగరంలోని హౌసింగ్ బోర్డ్ రామాలయంలో ఆదివారం మృత్యుంజయ యజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధలతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్పగారి మాధవి యజ్ఞాన్ని స్వయంగా జరిపించారు.గత జనవరి నెలలో జరిగిన శ్రీరామ శోభాయాత్రలో దురదృష్టవశాత్తు ఒక వ్యక్తి మరణించిన సంగతి తెలిసిందే. అటువంటిబాధాకరమైన,అవాంఛనీయ సంఘటనలు భవిష్యత్తులో మరెప్పుడూ జరగకూడదని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, క్షేమంగా ఉండాలని సంకల్పిస్తూ వారు ఈ యజ్ఞాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ శోభాయాత్రలో జరిగిన సంఘటన మమ్మల్ని ఎంతో కలిచివేసింది. ఆ కుటుంబానికి కలిగిన లోటు ఎవరూ పూడ్చలేనిది. భవిష్యత్తులో ఆధ్యాత్మిక ఉత్సవాల సమయంలో ఎటువంటి విఘాతాలుకలగకూడదని,ప్రజలందరికీ భగవంతుని రక్షణ ఉండాలని ఈ మృత్యుంజయ యజ్ఞాన్ని జరిపించాము. లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ హోమం ద్వారా ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలనిప్రార్థించాము అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు స్థానిక భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలి

– ఎస్సై పోకల హారిక



**సిద్ధవటం, మేజర్‌న్యూస్ ;** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలు నడపాలని మండల ఎస్సై పోకల హారికద్విచక్రవాహనదారులకుఅవగాహన కార్యక్రమం నిర్వహించారు మండలంలోని భాకరాపేట, మాధవరం గ్రామం పార్వతీపురం శీతల గంగమ్మ గుడి వద్ద ఆదివారం రాత్రి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన నిర్మించారు ఈ సందర్భంగా ఎస్సై హారిక మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడుకి హెల్మెట్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామంలో సంచరిస్తే సమాచారం తెలపాలని గ్రామంలో ప్రశాంతత వాతావరణ ఉండేటట్టు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్ఐ సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# 34 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ



అప్తాల్మిక్ ఆఫీసర్,చంద్ర మౌళి

**చాపాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని నక్కల దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అయ్యవారిపల్లి , నరహరిపురం, చిన్న గురువలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 34 మంది విద్యార్థులకు కంటి అద్దాలు నక్కల దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి ఓబులేసు ఆధ్వర్యంలో ఉచితంగా ఇవ్వడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ ఓబులేసు, అప్తాల్మిక్ ఆఫీసర్ జి.చంద్రమౌళి మాట్లాడుతూ జాతీయ అందత్వనివారణలోభాగంగా విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇస్తున్నట్లు తెలియజేశారు. కంటి ఆరోగ్యం పట్ల విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. విద్యార్థులు మంచి పోషక విలువలుకలిగినఆహారంతీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం రాఘవయ్య,, సూపర్ వైజర్ ప్రసాద్, అప్తాల్మిక్ ఆఫీసర్ యం.ఎస్.తేజ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , నాగరాజు, నరసింహశాస్త్రి, గోపీనాథ్, మరియు ఉపాధ్యాయులు, యంఎల్ హెచ్ పి, ఫర్హాట్ అంజుమ్,ఎయన్ యం లులక్ష్మీ,చంద్రకళ,ఆశాకార్యకర్తలు రామ సుబ్బమ్మ, వెంకట సుబ్బమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సకాలంలో అందని ప్రభుత్వ వైద్య సేవలు భక్తుని మరణం

- ప్రభుత్వ ఆసుపత్రిలో కనబడని వైద్య సిబ్బంది
- సకాలంలో చికిత్స అందక పోవడంతోనే నా భర్త మరణించారంటూ ఆరోపణ




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** సకాలంలో వైద్య సేవలు అందక కాళహస్తికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బ్రహ్మంగారిమఠంలో శనివారం జరిగింది. కాళహస్తి నుంచి రామయ్య కుటుంబ సమేతంగా బ్రహ్మంగారి దర్శనానికి శనివారం వచ్చారు ఆదివారం ఉదయాన్నే. కళ్ళు తిరిగి పడిపోవడంతో రామయ్యను హుటా హుటిన దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడ ఆసుపత్రి తాళం వేసి ఉండటం ఎవరు సిబ్బంది కానీ డాక్టర్ కానీ లేకపోవడంతో అరగంట పాటు వేచి చూసి 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో మైదుకూరుకు సొంత వాహనంలో తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలో రామయ్య చనిపోయారు. సకాలంలో వైద్య సేవలు అందించి ఉంటే మా భర్త ప్రాణాలతో బతికేవాడని మృతుని భార్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ యాత్ర స్థలం బ్రహ్మంగారి మఠంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు డాక్టర్లు ఉన్నారు ఒకరేమో డిప్యూటీ డిఎంహెచ్వోగా ప్రమోషన్‌రావటంతోఆయనతనిఖీలకే సరిపోతుంది ఉన్న ఒక ఒక డాక్టరు 104 సేవలకు ఇటు ఆసుపత్రి నిర్వహణకు కష్టంగా మారింది మరోవైపు కొంతమంది సిబ్బంది సరిగా విధి నిర్వహణలో ఉండారని అపవాది కూడా ఉంది. ఇలాంటి యాత్రస్థలంలో బాధ్యతతో పనిచేసే సిబ్బందిని నియమించి భక్తులకు 24 గంటలు సేవలందిలా చూడాలనిమఠం వాసులు భక్తులు కోరుతున్నాము.



# మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యం

రామాస్ శ్రీకర హాస్పిటల్ ఛైర్మెన్ డా.సి.రామాంజుల రెడ్డి



**కడప టౌన్ , మేజర్ న్యూస్ :** నగరంలోని స్థానిక నాగరాజు పేటలో ఉన్న రామాస్ శ్రీకర హాస్పిటల్ ఏడవ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ను సి. కృతిక్,మన్విత్‌లు కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సి.రామాంజుల రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా ప్రజలకు అతి తక్కువ ఖర్చుతోనే కార్పొరేట్‌స్థాయి వైద్య చికిత్సలు తమ ఆసుపత్రిలో అందిస్తున్నట్లుతెలిపారు.గత ఏడు సంవత్సరాలుగా తమ ఆసుపత్రి పై విశ్వాసం ఉంచి ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.నాణ్యమైన మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలను ప్రజలకు అందించి వారిని ఆరోగ్యవంతులుగా చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ జి.ఎన్.దీప్తి ప్రియాంక మాట్లాడుతూ కరోనా సమయంలో రామస్ శ్రీకర ఆసుపత్రి నిరంతరాయంగా పనిచేసి ఎందరో ప్రజల ప్రాణాలను కాపాడిందని గుర్తు చేశారు. జిల్లాకు చెందిన ప్రముఖులు, జర్నలిస్టులు, అధికారులకు తమ వంతుగా కరోనా సమయంలో వైద్య చికిత్సలు అందించామన్నారు.ప్రపంచ స్థాయి అత్యాధునిక వసతి సౌకర్యాలు,ప్రముఖ వైద్యులు, అనుభవం కల్గిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారనిఆమెతెలిపారు.ఈకార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, అనస్థీషియా స్పెషలిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర, రామాస్ శ్రీకర హాస్పిటల్ మేనేజర్ డీసీఎన్ బాబు,వెంగల్ రెడ్డి, డాక్టర్ చంద్ర,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# మల్లయ్య కొండ శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఎస్పై ఆరా...



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండలో మహాశివరాత్రికి జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తుల సౌకర్యాలు, తదితర ఏర్పాట్లపై ఎస్సై అనిల్ కుమార్ దేవాదాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహాశివరాత్రి రోజున వచ్చే వేలాదిమంది భక్తులకు రవాణా సౌకర్యం, వాహనాలకు కొండపైన, కొండ కింద పార్కింగ్ ఏర్పాట్లు, కొండపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరా తీశారు. మహాశివరాత్రి పర్వదినాన శివమాల భక్తులు, ప్రజలు తంబళ్లపల్లి, మదనపల్లె నియోజక వర్గాలతో పాటు కర్ణాటక రాష్ట్రం పరిసర జిల్లాల నుండి వేలాదిగా తరలివచ్చే భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో పాటు స్థానిక అన్నదాన కమిటీ సభ్యులతో చర్చించారు. మల్లయ్య కొండపై శివరాత్రి రోజున స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు, అన్నదాన కార్యక్రమానికి ఏర్పాటుచేసిన వాలంటీర్ల వివరాలు మంజూరు చేయాల్సిన పాసులు పై విచారణ చేశారు. మహాశివరాత్రి పర్వదినం భక్తులు సమన్వయం పాటించి స్వామివారిని దర్శించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలని ఎస్సై ఓ ప్రకటనలో కోరారు. ఆయన వెంట ఏఎస్ఐ నజీర్ భాష, కానిస్టేబుల్ రాఘవ, అన్నదాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో పేద ప్రజలందరికీ న్యాయం



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరుతో ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడి మా కుటుంబాలలో వెలుగులు నింపిన సీఎం చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు. ఆదివారం మండలంలోని కోసువారిపల్లి పంచాయతీలోని పలు గ్రామాలకు చెందిన ఆరు మంది గతంలో పలు ప్రమాదాలు, వ్యాధులు సోకి అప్పులు చేసి చికిత్సలు చేయించుకున్నారు. వారి ఆర్థిక ఇబ్బందులు గుర్తించిన టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బేరిశ్రీనివాసులు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులుమంజూరుకు సహకరించారు. ఆదివారం టిడిపి,కూటమినేతలు 6మందిలబ్ధిదారులకు రూ ఆరు లక్షల పైచిలుకు నిధుల చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు స్థానిక టిడిపి, కూటమి నాయకులకుకృతజ్ఞతలుతెలిపారు. ఈపంపిణీకార్యక్రమంలో బయమ్మ చెరువుసంఘఅధ్యక్షుడుఆదిరెడ్డి,కూటమినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నేరరహిత సమాజానికి ప్రజలందరూ సహకరించాలి

– సిఐ అనిల్ కుమార్

**కలికిరి మేజర్‌న్యూస్:** నేర రహితసమాజానికి ప్రజలందరూ సహకరించాలని సిఐ అనిల్‌కుమార్ ప్రజలకుసూచించారు.ఆదివారం కలికిరి మండలం గుట్టపాలెం పంచాయతీ వాడవాండ్ల పల్లెలో నేరరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజలకు సిఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'డిజిటల్ అరెస్ట్' పేరిట జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలను, వ్యక్తిగత వివరాలను ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. మహిళల భద్రత కోసం 'శక్తి యాప్' వినియోగంపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా చర్యలను తప్పకుండా పాటించాలని, మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, అనుమానాస్పద కార్యకలాపాలు చేసే వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని కోరారు.ప్రజలందరి సంక్షేమం మనఅందరి బాధ్యత అని తెలిపారు.



# ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో వారాహి అమ్మవారి ఆలయం పున: నిర్మాణానికి హామీ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో వారాహి అమ్మవారి ఆలయం పున: నిర్మాణానికి హామీ ఇచ్చారని బీజేపీ కడప జిల్లా జనరల్ సెక్రటరీ ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన ఈనెల 5వ తేదీన ప్రొద్దుటూరు లోని అయ్యప్ప స్వామి టెంపుల్ సమీపంలో వారాహి అమ్మవారు దేవాలయాన్ని ఫారెస్టు అధికారులు విచక్షణ రహితంగా కూల్చేసిన నేపథ్యంలో బీజేపీ హై కమాండ్ ఆదేశాల మేరకు పరిశీలించి ఫారెస్టు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ భూమి రెడ్డి లక్ష్మీకుమారితో



మాట్లాడారు. ఆలయంలో ఫారెస్టు వారు ఏమైతో కూల్చారో ఆ నిర్మాణాన్ని తిరిగి కట్టిస్తామని, ధ్వంసమైనా విగ్రహాలను ఆర్డర్ చేస్తామని ఫారెస్ట్ ఆఫీసర్‌లక్ష్మీకుమారి తెలిపారని ఆయన వివరించారు. ఈ సమస్యని అర్థం చేసుకొని తొందరగా పరిష్కరించినందుకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి భారతీయ జనతా పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబీజేపీప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు పాలెం కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి బి.జయలక్ష్మి, నాయకులు గౌరీశంకర్, శివాలయం బోర్డు మెంబెర్ విక్రాంత్, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ గురు ప్రసాద్, రూరల్ అధ్యక్షుడు మురళీ,డిస్ట్రిక్ ఎగ్జిక్యూటివ్‌మెంబర్‌రవి, వరం, సుధాకర్ పాల్గొన్నారు.

# రైతన్న ఐడి నెంబర్ నమోదు చేయించుకో

– వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా ఐడి నెంబర్ను రైతులు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాను పంటల బీమా అన్నదాత సుఖీభవ మరియు ఇతర సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా ఐడిని నమోదు చేసుకోవాలని రైతు తన సొంత మొబైల్ ద్వారా గాని లేదా సమీపంలోని రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి వ్యవసాయ సహాయకులు వద్ద నమోదు చేసుకోవచ్చును అని తెలిపారు.ఇందుకు కావలసిన పత్రాలు పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ కార్డు, ఆధార్ కు అనుసంధానమైన మొబైల్ కావున మండలంలోని రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీ ఐడిని పొందవలెననితెలిపారు.

# వయోవృద్ధుల పితామహుడిగా మిట్టల్ సేవలు అభినందనీయం

– డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఘననివాళులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మాజీ జాతీయ అధ్యక్షులు మిట్టల్ మృతికి ఏపీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు.అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె పట్టణం,జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు సినియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ అధ్యక్షతన నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికి కార్యదర్శి కరుణాకర్,కోశాధికారి ఉస్మాన్ సాహెబ్,సలహాదారులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావుల ఆధ్వర్యంలో కొనసాగిన సమావేశంలో ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫడరేషన్ మాజీ జాతీయ అధ్యక్షుడు 101వ సంవత్సరంలో అడుగిడిన వెంటనే పరమవదించారని,ఆంధ్రప్రదేశ్ తరపున ఆయన సేవలను కొనియాడారు.సీనియర్ సీటిజన్ల పితామహుడు మిట్టల్ అని డాక్టర్ మునిగోపాలకృష్ణ పేర్కొన్నారు.అలాగే సీనియర్ సిటిజన్ శంకరరెడ్డి కుమారుడు ఆర్.డి.ఒ ఉత్తర్వులను పాటించకపోవడం,తండ్రికి ఇవ్వవలసిన డబ్బు సంరక్షణకు ఇవ్వడం లేదని ఈ సమావేశంలో ఫిర్యాదు చేశారని తెలిపారు.రచయిత టిఎస్ఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ కడప – బెంగళూరు వయా మదనపల్లె రైలు రోడ్డును పెండింగులో వుంచడం బాధాకరమని చెప్పారు. పెన్షనర్లకు రావాల్సిన 30నెలల డి.ఆర్ బకాయిలు చాలామంది పెన్షనర్లకు అందలేదని జాయింట్ సెక్రటరీనాగరాజుపిర్యాదుచేశారు.డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు మాట్లాడుతూ మదన పల్లె పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం,అధికారులు చర్యలు ప్రారంభించడాన్ని స్వాగతించారు.ఈ ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో ధనలక్ష్మి,జయమ్మ, ప్రేమ,ఈసీ మెంబర్ మహబూబ్ బాషాతోపాటు సభ్యులు పాల్గొన్నారు.అనంతరం రామ్మోహన్ రెడ్డి వయోవృద్ధుల బాధలను పాట రూపంలో చక్కగా ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు.

# సుమోటో కాస్ట్ వెరిఫికేషన్‌కు సహకరించండి

వీఆర్వో శ్రీనివాసులు

**పుల్లంపేట మేజర్ న్యూస్:** పుల్లంపేట సచివాలయం పరిధిలో సుమోటో కాస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ అయిన లబ్ధిదారుల్లో సుమారు 80 మంది గ్రామంలో లేదా అందుబాటులో లేకపోవడంతో గుర్తించలేకపోతున్నామని వీఆర్వో శ్రీనివాసులు తెలిపారు. సంబంధిత లబ్ధిదారుల పేర్లను సచివాలయంలో ప్రదర్శించినట్లు పేర్కొన్నారు.దూర ప్రాంతాల్లో ఉన్న వారు లేదా సరైన సమాచారం అందని వారు వెంటనే సచివాలయాన్ని సంప్రదించి అవసరమైన వివరాలు అందించాలని కోరారు. సుమోటో కాస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియ సజావుగా పూర్తవ్వడానికి పుల్లంపేట ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కడప ఉక్కు పరిశ్రమ, రైల్వే లైన్ పూర్తి చేయాలి

పులివెందుల మెడికల్ కళాశాల ప్రయివేటీకరణ ఆపాలి: ఆర్ఎస్ఎఫ్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, కడపబెంగళూరు రైల్వే లైన్ పనులను వేగవంతం చేయాలని, పులివెందుల మెడికల్ కళాశాల ప్రయివేటీకరణను ఆపాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ నెల 11వ తేదీ నుంచి జమ్మలమడుగు నుంచే ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బైక్ యాత్ర ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు. జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలతోనే ప్రాంత అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కడప ఉక్కు పరిశ్రమ పూర్తైతే సుమారు 10 వేల మందికి ఉద్యోగాలు, లక్ష మందికి ఉపాధి లభిస్తుందని, అనుబంధ రంగాల్లో మరెన్నో కుటుంబాలు లాభపడతాయని అన్నారు. దీంతో ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతు ందన్నారు. అదేవిధంగా కడపబెంగళూరు రైల్వే లైన్ పూర్తి అయితే బెంగళూరుకు రవాణా సౌకర్యం మెరుగుపడి విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలు, రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటు ందని చెప్పారు. 2014 నాటికి పూర్తవ్వాల్సిన ఈ రైల్వే ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ పూర్తికాలేదని విమర్శించారు.పులివెందుల మెడికల్ కళాశాలప్రయివేటీకరణకుప్రభుత్వం ప్రయత్నించడం బాధాకరమని, వైద్యం వైద్య విద్య సామాన్యులకు అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంశీ, ప్రధాన కార్యదర్శి సాయి, నాయకులు బాలు తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడం మనందరి బాధ్యత

ఎన్ఎస్ఎస్ పీఓ డాక్టర్ సునీత

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా యువతీ యువకులకు ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయని యోగి వేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి.సునీత అన్నారు. స్థానిక బాలాజీ నగర్ రోడ్ నెంబర్ 13 నందు నిర్వహించిన రక్తదాన శిబిరంలో బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్వి శివారెడ్డి తోపాటు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రక్తం కృతిమంగా తయారవ్వదని తెలిపారు. భారతదేశం ఎంత ఆధునికంగా ముందుకు పోయినప్పటికీ రక్తదానం అనేది ఒక మనిషి మాత్రమే చేయగలరని కావున యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలనికోరారు. రిమ్స్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్లఅత్యవసరపరిస్థితిలో ఉన్న రోగులకు సహాయం కావడంతో పాటు రక్తదానం చేసేవారికి ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయని చెప్పారు. య ువత రక్తదానంపైన సరైన అవగాహన లేక ోవడంతో రక్తదానం శరీరాన్ని బాధిస్తుందని యువత భావిస్తున్నారు. రక్తదానం చేయడం ద్వారా వచ్చే లాభాల గురించి గ్రహించి రక్తదానం చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని జేబీవీఎస్ సంస్థ వ్యవస్థాపకుడు అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో 39మందిరక్తదానం చేయడంతో రిమ్స్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థసభ్యులు కాశీవిశ్వనాథ్,దిలీప్, రామచంద్రుడు, సింగ్, చారి, సురేంద్ర, అఖిలేష్, లేగానంద్, వసంత, హర్షిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.




# ఉదయాన్నే ఖాళీ కడుపుతో పుదీనా టీ

– పుదీనా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఉదయాన్నే నిద్రలేచిన వెంటనే పుదీనా టీ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. దీంతో నోటికి రుచి, వికారం నుండి ఉపశమనం లభిస్తుంది. అపానవాయువు, కడుపు నొప్పి నుండి ఉపశమనం పొందడంలో పుదీనా టీ అద్భుతంగా సహాయపడుతుంది. పొట్ట సమస్య నుంచి ఉ పశమనం లభిస్తుంది. పుదీనా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఉదయాన్నే నిద్రలేచిన వెంటనే పుదీనా టీ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.ఇందులోపోషకాలు,ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. దీంతో నోటికి రుచి, వికారం నుండి ఉపశమనం లభిస్తుంది. అపానవాయువు, కడుపు నొప్పి నుండి ఉపశమనం పొందడంలో పుదీనా టీ అద్భుతంగా సహాయపడుతుంది. పొట్ట సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో పుదీనా టీ తాగటం వల్ల మీలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది యాంటీ బాక్టీరి యల్, యాంటీవైరల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంది. ఇవన్నీ రోగనిరోధక వ్యవస్థకు సహాయపడతాయి. పుదీనా టీతో ఈజీగా బరువు తగ్గుతారు. చక్కెర వేసి తయారు చేసిన టీ, కాఫీలు తాగే బదులు క్యాలరీలు లేని పిప్పరమెంటు టీ తాగడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు మరింతని స్థిరంగా ఉంటాయి. ప్రతిరోజు ఉదయం పుదీనా టీ తాగడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. అజీర్ణం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలుతగ్గుతా యి. అంతేకాకుండా పుదీనాలోని మెంథాల్ అనే పదార్థం కడుపులో వాయువును తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనా టీ తలనొప్పి, మైగ్రేన్ నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనా ఒత్తిడిని తగ్గించి, మనస్సును ప్రశాంతంగా ఉంచడానికి సహాయపడుతుంది. పుదీనా యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని రక్షిస్తాయి దీని వల్ల చర్మంపై ముడతలు పడకుండా ఉంటాయి. పుదీనాలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలెర్జీ



వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పుదీనా ఆకుల నుండి విడుదలయ్యే సహజ మెంథాల్ నూనె ఆవిరితల కండరాలను సడలించడంలో సహాయపడుతుంది. ముఖ, చర్మ సౌందర్యానికి కూడా దోహదపడుతుంది. పిప్పరమింట్ టీ సాధారణంగా ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేనిది. కానీ, కొంతమందికి కడుపు నొప్పి, గుండెల్లో మంట, విరేచనాలు కూడా కలిగే అవకాశం ఉంటుంది. అందువలన పుదీనా టీ తాగడం చాలా మంచిదని మేధావులు, పెద్దలు తెలియజేస్తున్నారు.

## శివకోటి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కలికిరి మేజర్ న్యూస్: స్థానిక మండలంలోని మేడి కుర్తి గ్రామపంచాయతీ బహుదానది ఒడ్డున వెలసిన ఆగస్తేశ్వర దేవాలయం నందు శివకోటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శివకోటి కార్యక్రమ దాతలు దేవేంద్ర, పద్మావతి, తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ (మాఘ మాసం)శివరాత్రి నెలలో శివున్ని పూజించడం,శివ కోటి కార్యక్రమాలు జరపడం వలన శివపార్వతుల కటాక్షంలభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం నేడు అనగా సోమవారం ఉదయం 6 గంటల నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు నిర్వహించబడుతుందనితెలిపారు. భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కావున భక్తదులందరూ కూడా ఆహ్వానితులేనని తెలిపారు. భక్తులు వచ్చి శివనామస్మరణం చేసి ఆ పరమ శివుని కటాక్షాన్ని,ఆశీస్సులను పొందాలని కోరారు.

## మంచినీటి బోరు మరమ్మతులు చేయించిన సర్పంచ్



కలికిరి మేజర్ న్యూస్: కలికిరి మండలంలోని మరికుంటపల్లి గ్రామపంచాయతీ మరికుంటపల్లి బస్టాప్ వద్ద ఉన్నటువంటి మంచి నీటి బోరు మరమ్మతులు చేయించి తాగునీటి సమస్య తీర్చినట్లు సర్పంచ్ రెడ్డి రామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామంలో ఎక్కడైనా మంచినీటి సమస్య ఉంటే తక్షణమే స్పందించి మంచినీటి పరిష్కారం చేస్తున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు. ఈ నీటి సమస్య పరిష్కారంకావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కడప శిల్పారామంలో సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు





**కడప రిమ్స్ మేజర్ న్యూస్ :** కడప శిల్పారామంలోని సాంస్కృతిక కళావేదికపై శనివారం సాయంత్రం 6.30 గంటలకు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పద్మాకర్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన నేతరాన్వి డాన్స్ అకాడమీ బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా బృంద సభ్యులు పల్లె జానపద, శాస్త్రీయ, సినీ నృత్య రూపాలతో అద్భుత ప్రదర్శనలు అందించారు. ముఖ్యంగా "రానురాను ముంబై రాను", "వృక్షుమ్", "ఆయుధపూజ" పాటలకు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకుల నుంచి ఘనాభినందనలు పొందాయి. ఈ కార్యక్రమం శిల్పారామం పరిపాలన అధికారి ఇంచార్జ్ డి. వెంకటసుబ్బయ్య పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది.

## మద్యం విషయంపై ఇరువురి మధ్య ఘర్షణ..!

### తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలింపు..



**బద్వేల్ మేజర్ న్యూస్** : బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్డు వైన్ షాప్ వద్ద మద్యం విషయంలో షాపు వద్ద షాపు యజమాని కొనుగోలు పై దారుణపై వ్యక్తిపై దాడి...వివరాల్లోకెళితే నెల్లూరు రోడ్ లోని వైన్ షాపు వద్దకు మద్యం కొనుగోలు చేసేందుకు వ్యక్తి వెళ్ళగా ఒక్కటి యజమాని కొనుగోలుదారుడు మద్యం విషయమై దుర్భాష లాడంతో మద్యం కొనుగోలు వ్యక్తిపై షాపు యజమాని దాడి చేయగా అక్కడి నుంచి దాడిలో దెబ్బలు తిన్న వ్యక్తిదాడి జరిగిన అనంతరం తన బంధువులతో కలిసి పట్టణంలోని హెచ్పి పెట్రోల్ బంకు వద్ద బ్రాందీ షాపు యజమానిపై దాడి చేయగా పరస్పర దాడులతోఇరువురికి రక్త గాయాలు, సంఘటన స్థలానికి పోలీసులు చేరుకోవడంతో ఇరువర్గాలు ను అదుపు చేశారు . గాయపడిన ఇరువురిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు . పూర్తి సమాచారం తెలియ రావలసి ఉన్నది.

# ముగిసిన గీతా జ్ఞాన యజ్ఞం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవస్థానం (అమ్మవారిశాల)లో శనివారం, ఆదివారం జరిగిన గీత జ్ఞాన యజ్ఞం ప్రవచనాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మశ్రీ డాక్టర్ యల్.వి. గంగాధర శాస్త్రి నిత్య జీవితంలో భగవద్గీత గురించి ఆయన ప్రవచనాల ద్వారా తెలియజేస్తూ భగవద్గీత కేవలం ఒక మతగ్రంథం మాత్రమే కాదని, అది ఒక జీవన మార్గదర్శి, మనిషి ఒత్తిడి లో ఉన్నప్పుడు నిర్ణయాలు తీసుకోలేనప్పుడు లేదా జీవితంపై నిరాశ కలిగినప్పుడు సరైన మార్గాన్ని చూపే మానసిక శాస్త్రమే భగవద్గీత అని వివరించారు. ధర్మాన్ని రక్షించు, అది నిన్ను రక్షిస్తుందనే సందేశంతో పాటు, మనిషి తనలోని అజ్ఞానాన్ని వీడి ఎలా జీవించాలో భగవద్గీత నేర్పిస్తుంది అని తెలిపారు. భగవద్గీత ప్రతి ఒక్కరి ఇంట్లో వుంచుకొని ప్రతి రోజు ఒక శ్లోకాన్ని చదివి ప్రతి ఒక్క హిందువు ఆచరించాలని సూచించారు. అన్యమతం కన్నా స్వధర్మమే మిన్న అన్న విషయాన్ని హిందువులకు అందరికి అర్థమయ్యేలా వివరించారు. ప్రతి ఒక్క మాతృమూర్తి తన పిల్లలకు రోజు కొంత సమయాన్ని కేటాయించి మన సంస్కృతి, సాంప్రదాయం, ధర్మం గురించి వివరించి వారు ధర్మమార్గంవైపు నడిచేలా పిన్న వయస్సు నుంచి అమ్మ తొలి విద్యాభోదన చేయాలని వివరించారు. ప్రతి ఒక్క దేవాలయ ప్రాంగణంలో భగవద్గీత అందరికి వినిపించేలా ప్రతిరోజు ఉండాలని సూచించారు. కష్ట సుఖాలలోనూ ధర్మాన్ని వీడకుండా ఉండాలని



వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు విరివిగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు. అనంతరం ఆర్యవైశ్య సభ వారు యల్. వి. గంగాధర్ శాస్త్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రాంమ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు జొన్నల గడ్డ రవీంద్రబాబు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెంకొండు ప్రతాప్, కోశాధికారి జాలాది పరమేశ్ పర్యవేక్షించి భక్తాదులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షణ నిర్వహించారు.

## రెండు శాఖల విధుల భారం..

# విద్యుత్ శాఖ ఉద్యోగుల ఆవేదన

### - ఎమ్మెల్యే మాధవి రెడ్డికి వినతిపత్రం ఇచ్చిన యూనియన్ నాయకులు

**కడప మేజర్ న్యూస్ :** గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది రెండు శాఖల విధుల భారం కారణంగా తీవ్రమైన మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ 2019లో జి.ఓ. నెం.110 ద్వారా గ్రామ/వార్డు సచివాలయాల్లో విద్యుత్ శాఖ విధుల కోసం నియమితులైన ఉద్యోగులు ప్రస్తుతం సచివాలయ పనులతో పాటు విద్యుత్ శాఖ (కరెంట్ ఆఫీస్) పనులు కూడా ఒకేసారి చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. ఒకవైపు ప్రమాదకరమైన టెక్నికల్/ఎలక్ట్రికల్ విధులు నిర్వహిస్తూనే, మరోవైపు నిరంతర ప్రభుత్వ సర్వేలు, సచివాలయ పరిపాలన పనులు చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. రెండు విభాగాల పనులు ఒకేసారి చేయకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని క్షేత్రస్థాయి అధికారులు హెచ్చరిస్తుండటంతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నామని ఉద్యోగులు పేర్కొన్నారు. సర్వేల భారం కీలక సమస్యగా మారిందని ఉద్యోగులు చెబుతున్నారు. సర్వేల కారణంగా మాతృ శాఖకు సంబంధించిన సాంకేతిక పనులను



సకాలంలో పూర్తి చేయలేకపోతున్నా మని, దీని వల్ల ప్రజలకు సేవలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు. ప్రాణాపాయానికి గురిచేసే విద్యుత్ విధులు నిర్వహించే ఉద్యోగులను ఈ విధంగా పరిపాలనా పనులతో బంధించడం అన్యాయమని వారు అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు సుమారు 100 మందికి పైగా విద్యుత్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని, 150 మందికి పైగా గాయాలపాలై అంగవైకల్యానికి గురయ్యారని వారు పేర్కొన్నారు. ఇతర ఏ శాఖలోనూ ఇంత అధికంగా ప్రమాదాలు, మరణాలు లేవని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి కి ఉద్యోగులు వినతి పత్రం ఇచ్చారు. అనవసరమైన సర్వేల నుండి విముక్తి కల్పించాలని, ఒకే శాఖ పరిధిలో మాత్రమే విధులు నిర్వహించేలా స్పష్టమైన కేటాయింపులు చేయాలని వారు కోరారు. రెండు శాఖల విధుల భారం నుంచి విముక్తి కల్పిస్తేనే ఉద్యోగుల భద్రత, ప్రజలకు మెరుగైన సేవలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ాడవీ యూనియన్ నాయకులు సుబ్బరాయుడు శ్యామ్, కులాయప్ప, రవి,శివ, వంశి, ఇంద్ర, వంశీ, ఆది, ప్రవీణ్, మల్లయ్య, నరసింహులు, రజిబుల్ పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన కారు – వ్యక్తికి తీవ్ర గాయాలు

ఖాజీపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బుడ్డాయపల్లె క్రాస్ వద్ద శనివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నందిపాడు గ్రామానికి చెందిన ఏనుగు సుబ్బారెడ్డి తన మోటార్ సైకిల్‌పై నందిపాడు వైపు రోడ్డుకు ఎడమ వైపున ప్రయాణిస్తున్న సమయంలో, వెనుక నుండి వచ్చిన ఒక కారు అతివేగంగా బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుబ్బారెడ్డి కింద పడిపోయి తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా గాయపడిన వ్యక్తిని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఖాజీపేట పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా






## విధులకు రాని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు, సిబ్బందిని విధుల నుండి తొలగించాలి..

### – ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్..** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒక ప్రాణం తీసిన ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు మరియు సిబ్బందిని నిధుల నుండి తొలగించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం పుణ్యక్షేత్రంగా బాగా అభివృద్ధి చెందడంతో వందలాది మంది భక్తులు బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు వస్తుంటారు ఇక్కడికి వచ్చి ఎవరైనా అనారోగ్యానికి గురైతే సరైన సదుపాయాలు ఉండవనేది ఈరోజు జరిగిన ఘటనకు ఉదాహరణ.ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు మరియు సిబ్బంది ఏ ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో లేక పుణ్యక్షేత్రానికి వచ్చిన యాత్రికులు స్పృహ తప్పి పడిపోతే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే అక్కడ ఏ ఒక్కరు కూడా అందుబాటులో లేకపోవడంతో మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లే లోగా ఆ వ్యక్తి మరణించడం జరిగింది. దీనికి ప్రధాన నిర్లక్ష్యం ఇక్కడ కేవలం ఇద్దరు డాక్టర్లు మాత్రమే డ్యూటీ చేస్తున్నారు అందులో ఒక డాక్టర్ డిప్యూటీ డిఎంహెచ్వో నాగమల్లేసు క్యాంపులకు తిరుగుతూ బ్రహ్మంగారిమఠం మండల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన విధుల్లో ఉన్నట్లు మరిచాడు. కేవలం ఒక డాక్టరు మాత్రమే అందుబాటులో ఉండడంతో ఆయన కూడా సెలవు దినం కావడం డ్యూటీకి రాకపోవడం అక్కడ పనిచేస్తున్న సిబ్బంది కూడా ఎవరు హాస్పిటల్ అందుబాటు లేకపోవడంతో ఒక వ్యక్తి మరణానికి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది కారణమయ్యారు. ఎవరు అడిగే వారు లేకపోవడంతో డిప్యూటీ డిఎంహెచ్వో గా చెప్పుకుంటున్న నాగమల్లేష్ విధులకు రాకుండా బయట తిరుగుతూ ఆయనకు సహకరించని కొన్ని ఆర్ఎంపీ సెంటర్లను సీజ్ చేస్తూ బ్రహ్మంగారిమఠం మండలంలో దాదాపు 8 ఆర్ఎంపి క్లినిక్ లు ఉన్నాయని మేము ఫిర్యాదు చేసిన వాటిని పరిశీలించడం కూడా మరిచారు. యాత్రికులు రోజు వందల సంఖ్యలో వస్తుంటారు కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం డాక్టర్లను మరియు సిబ్బందిని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యక్తి మరణానికి కారణమైన ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు మరియు సిబ్బంది పై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు భరత్ పాల్గొన్నారు.

## యద్దల చిన్నయ్య భౌతిక కాయానికి నివాళులు

### – టీడీపీ యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి

రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్. : రైల్వే కోడూరు మండలం అనంతరాజు పేట బిసి కాలినీలో ఉన్న యద్దల చిన్నయ్య మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసిన నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలా టిడిపి నాయకులు పందేటి వెంకట రామరాజు, అనంత రాజు పేట టిడిపి యువ నాయకులు ఆకేపాటి సుకుమార్ రెడ్డి తో పాటు కూటమి నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 'విశ్వ శాంతి' కోసం ప్రత్యేక ప్రార్థనలు : పాస్టర్ పి.మహేష్

**కడప టౌన్, మేజర్న్యూస్ :** నేటి ఆధునిక కాలంలో మానవ సంబంధాల మధ్య పెరిగిపోతున్న విద్వేషాలను రూపుమాపి, ప్రపంచమంతా శాంతి సౌభాగ్యాలతో విరాజిల్లాలని నగరంలోని కృపా కాలనీ న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ ల ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ శాంతి కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మహేష్ మాట్లాడుతూ"యుద్ధ భయాలు, అంతర్గత కలహాలతో ప్రపంచమంతా అశాంతి వైపు వెళ్తున్న తరుణంలో, యేసు క్రీస్తు బోధించిన




ప్రేమ, క్షమాగుణం మాత్రమే సమాజాన్ని రక్షించ గలవు" అని ఉద్ఘాటించారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఈర్ష్య, ద్వేషాలను వీడి ఎదుటివారిని సోదరభావంతో చూడాలని సూచించారు. యువత చెడును విసర్జించి సన్మార్గంలో మెలగాలని కోరారు. దేశానికి వెన్నెముకైన రైతుల క్షేమం కొరకు, సకాలంలో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలనిభగవంతుడిని వేడుకున్నారు. పాలకులు, అధికారులు ప్రజా క్షేమాన్ని కాంక్షిస్తూ, అవినీతి రహితమైన, పారదర్శకమైన పాలన అందించి, ప్రజల మెప్పు పొందాలని రాజుల కొరకు అధికారులకొరకు ప్రార్థనలు చేశారు.ప్రతి ఒక్కరి జీవితం తీపిగా ఉండాలని కోరుకుంటూ భక్తులందరితో కలిసి కేక్కట్చేశారు.ఈకార్యక్రమంలో పి.రవితేజ, కీర్తన, రోజా, శాంతిరాజు, ఏ.అగస్టిన్, రామాం జినమ్మ, రమణమ్మ, ఎల్లమ్మ, సుగుణమ్మ,ధూపం పుల్లయ్య,సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

### – ఉపాధి హామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించాలి – రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలి

### – మెడికల్ మాఫియాను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి – సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తిరుమల లడ్డూ కల్తీ విషయం చూట్టూనే రాజకీయాలే చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు ఆరోపించారు .ఆదివారం బి.కొత్తకోటలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మహేష్, సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, మురళితో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని ఘోరంగా ద్రోహం చేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగం, పేదరికం, రైతాంగ సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నా ప్రభుత్వం మాత్రం ప్రజల సమస్యలపై స్పందించకుండా తిరుమల లడ్డూ కల్తీ రాజకీయ డ్రామాలకే పరిమితమవుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా గ్రామీణ ప్రజలకు జీవనాధారంగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించి, కూలీలకు 200 రోజుల పని కల్పించడంతో పాటు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ,తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ పనులను కుదించటం ద్వారా గ్రామీణ పేదలను ఆకలిచావుల వైపు నెట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందనివారుహెచ్చరించారు.అలాగే, రాయల సీమ ప్రాంతం తీవ్ర నీటి కొరతతో అల్లాడుతుంటే, రాయలసీమఎత్తిపోతలపథకాన్ని నిర్లక్ష్యం చేయడం అన్యాయం అని పేర్కొన్నారు. ఈ పథకాన్ని తక్షణమే పూర్తి చేసి రాయలసీమ రైతాంగానికి సాగునీరు, త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.వైద్య రంగంలో నియంత్రణ లేకుండా పెరిగిపోతున్న మెడికల్ మాఫియాను అరికట్టడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీకి అడ్డుకట్ట వేయకుండా ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేయడానికి అవకాశం కల్పిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, వైద్య సేవలు సామాన్యులకు అందుబాటులోకి తేవాలని, మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ విరమించుకోవాలని డిమాండ్ చేశారు., కరువుతో కష్టపడుతున్న ప్రాంతాల్లో సాగునీటి సమస్యల పరిష్కారానికి హంద్రీనీవా కాలువకు సబ్ చానల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సబ్ చానల్ ఏర్పాటు చేస్తే వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని, రైతుల జీవన స్థితి మెరుగుపడుతుందని వారు తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి తక్షణ చర్యలు చేపట్టాలని, లేకపోతే ప్రజలను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగాఆందోళనలు,పోరాటాలు నిర్వహించేందుకు సీపీఐ సిద్ధంగా ఉందని వారు హెచ్చరించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప మాట్లాడుతూ కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న సార్వత్రిక దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సీపీఐ సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.జిల్లా వ్యాపారం సీపీఐ శ్రేణులు సమ్మెలోపాల్గొనాలనికోరారు.జిల్లాలోనూతన పరిశ్రమలుఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనిడిమాండ్చేశారు. కరోనా సమయంలో బి కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ ను తక్షణమేప్రారంభించాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ తంబళ్లపల్లె నియోజకవర్గకార్యదర్శి యస్. మనోహర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, మురళి,సీనియర్ నాయకులుయస్.బషీర్ఖాన్,ఏఐటీయూసీ బి.కొత్త కోట మండల అధ్యక్షుడు యస్.తంబయ్య శెట్టి, గంగులప్ప,నారాయణస్వామి పాల్గొన్నారు.



## ఆరుగురు జూదరుల అరెస్ట్

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్.చింతకొమ్మదిన్నె మండలం కమ్మవారిపల్లె గ్రామ సమీపంలోని కంప చెట్ల వద్ద మంగతాయి జూదం ఆడుతున్న ఆరుగురు జూదరులను ఎస్ఐ శ్రీనివాసుల రెడ్డి మరియు పోలీసు సిబ్బంది శుక్రవారం అరెస్ట్ చేశారు.జూదరుల వద్ద నుంచి పేక ముక్కలు మరియు రూ.17,200 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## ఎన్టీపీసీ చెక్పోస్ట్ వద్ద అక్రమ పీడీఎస్ బియ్యం పట్టివేత

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్. కడప నుండి రాయచోటికి అక్రమంగా తరలిస్తున్న 70 సంచుల పీడీఎస్ బియ్యాన్ని ఎస్ఐ శ్రీనివాస రెడ్డి మరియు పోలీసు సిబ్బంది ఎన్టీపీసీ చెక్పోస్ట్ వద్ద పట్టుకున్నారు.అక్రమ రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని మరియు పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.